జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 136 హైదరాబాద్, జులై 30 ఆదివారం 2023 8 పేజీలు వెల : 5.00



## వరంగల్ భద్రకాళి చెరువుకు గండి

**ముంపు ప్రాంత ప్రజలు వెంటనే ఇళ్లను ఖాళీ చేయాలని అధికారుల ఆదేశం**

వరంగల్ జిల్లాలో తాజాగా వరంగల్ భద్రకాళి చెరువుకు గండి పడింది. పోతననగర్ వైపు భద్రకాళి చెరువుకు గండి పడింది. దీంతో ఉద్ధృతంగా వరద పోతోంది. దీంతో భయాందోళనలో పోతననగర్, సరస్వతి నగర్ వాసులు ఉన్నారు. వర్షం లేకపోయినప్పటికీ భద్రకాళి చెరువుకు భారీగా తరలివస్తోంది వరద. చెరువుకు వరద పోటేత్తడంతో కోతకు గురైంది కట్ట. ఇక ఈ సంఘటనపై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.వరంగల్ జిల్లాలో తాజాగా వరంగల్ భద్రకాళి చెరువుకు గండి పడింది. పోతననగర్ వైపు భద్రకాళి చెరువుకు గండి పడింది. దీంతో ఉద్ధృతంగా వరద పోతోంది. దీంతో భయాందోళనలో పోతననగర్, సరస్వతి నగర్ వాసులు ఉన్నారు. వర్షం లేకపోయినప్పటికీ భద్రకాళి చెరువుకు భారీగా తరలివస్తోంది వరద. చెరువుకు వరద పోటేత్తడంతో కోతకు గురైంది కట్ట. ఇక ఈ సంఘటనపై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# దేశం గర్వించే క్షణాలకు...



## కౌంట్ డౌన్

### ఇతర దేశాల రాకెట్లను నింగిలోకి పంపిస్తోన్న ఇస్రో..

శ్రీహరికోట: అంతరిక్ష ప్రయోగాలు చేపడుతున్న అగ్రదేశాలతో పోలిస్తే.. భారత్ సీనియారిటీ తక్కువ. అయినా ప్రపంచంలో ఇపుడు ఏ దేశం అంతరిక్షంలోకి తమ ఉపగ్రహాలను పంపాలన్నా ముందుగా గుర్తుకు వచ్చేది భారత్. ఇంకా చెప్పాలంటే నాసా లాంటి అంతరిక్ష పరిశోధనల్లో టాప్‌లో ఉంది అమెరికా. అలాంటి అమెరికాకు చెందిన శాటిలైట్లను సైతం ఇస్రో అంతరిక్షంలోకి పంపిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఒకప్పుడు మన దేశ అవసరాల కోసం ఇతర దేశాలపై ఆధార పడ్డ పరిస్థితి నుంచి ఇపుడు మనం ఇతర దేశాల ఉపగ్రహాలను సైతం నింగిలోకి పంపగలిగే స్థాయికి చేరుకున్నాం. అందుకు ఇస్రో శ్రమ ఎంతో ఉంది. తాజాగా మరో కీలక ప్రయోగానికి ఇస్రో సిద్ధమైంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) చంద్రయాన్ .3 రాకెట్ ప్రయోగం విజయవంతం తర్వాత పదిహేను రోజులకే ఇస్రో శాస్త్రవేత్తలు సింగపూర్ దేశానికి చెందిన 7 ఉపగ్రహాలను నింగిలోకి పంపనున్నారు.
(మిగతా 2లో..)

## బాణాసంచా గోడౌన్‌లో పెద్దపెద్ద శబ్దాలతో పేలుడు..

**తొమ్మిది మంది మృతి..**



చెన్నై: తమిళనాడులోని కృష్ణగిరి జిల్లాలో బాణా సంచా నిల్వ చేసే గోడౌన్‌లో శనివారం జరిగిన పేలుడులో 9 మంది మృతి చెందగా, మరో 10 మంది గాయ పడ్డారు . అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఫైర్ అండ్ రెస్క్యూ సర్వీసెస్ సంయుక్తంగా జిల్లా పోలీసులతో కలిసి ఆపరేషన్ నిర్వహించడంతో మరో ఐదుగురు వ్యక్తులు గోడౌన్‌లో చిక్కుకున్నట్లు సమాచారం. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, బాధితుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని కృష్ణగిరి పోలీసు అధికారులు మీడియాకు ధృవీకరించారు. మంగళవారం విరుదునగర్ జిల్లా శివకాశిలోని బాణాసంచా యూనిట్‌లో జరిగిన పేలుడులో ఇద్దరు మహిళా కార్మికులు ప్రాణాలు కోల్పోయారు.

## కేంద్రం నిద్రపోతోందా?



**మణిపూర్‌లో హింస దేశ ప్రతిష్టకు దెబ్బ**
**శాంతి నెలకొందని కేంద్రం చెబుతోంది..**
**మరి ప్రజలెందుకు ఇళ్లకు వెళ్లడం లేదు**
**అనుక్షణం తీవ్ర భయాందోళనల్లో జనం**
**ప్రజలను కలుసుకుంటున్న ఇండియా ఎంపిలు**

న్యూఢిల్లీ : దాదాపు తొంబై రోజులుగా ఈశాన్య రాష్ట్రం మణిపూర్ తగలబడుతుంటే, కేంద్ర ప్రభుత్వం నిద్రపోతుందా? అని ప్రతిపక్ష ఎంపీలు ప్రశ్నించారు. మణిపూర్‌లో హింస దేశ ప్రతిష్టను మాత్రమే కాదు, యావత్ ఈశాన్య రాష్ట్రాల ప్రతిష్టను మంటగలుపుతోందని వారు పేర్కొన్నారు. (మిగతా 2లో..)

## వరదలు, సహాయక చర్యలపై కేసీఆర్ సమీక్ష



హైదరాబాద్: రాష్ట్రంలో వరదలు, సహాయక చర్యలపై ముఖ్యమంత్రి కేసీఆర్ వరుసగా మూడోరోజు సమీక్ష నిర్వహించారు. ఇటీవల నాలుగైదు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా వరదలు పోటెత్తిన విషయం తెలిసిందే. కుండపోత వర్షాలకు గోదావరి ఉప్పొంగగా.. వరదలు ముంచెత్తాయి. వరదలపై ఎప్పటికప్పుడు నేతలు, అధికారులతో ఆరా తీస్తూ ఎప్పటికప్పుడు సూచనలు చేశారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో వరుసగా శనివారం వరుసగా మూడో రోజు మూడో రోజు మంత్రులు, అధికారులు విస్తృతంగా సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు.క్షేత్రస్థాయిలో సహాయక చర్యల గురించి మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులతో మాట్లాడి ఆరా తీశారు. ముంపు ప్రాంతాల్లో ఇంకా చేపట్టాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భద్రాచలం వద్ద పరిస్థితి, అప్రమత్తతపై ఇంజినీర్లకు ఆదేశాలు ఇచ్చారు. ఈఎన్‌సీలు, చీఫ్ ఇంజినీర్లకు దిశానిర్దేశం చేశారు. ముంపును తగ్గించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇన్‌ఫ్లోను అంచనా వేసి, ఇతరశాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని చెప్పారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరద నష్టం

## రూ.414 కోట్లు..

### సాయంపై త్వరలో నిర్ణయం: ఎర్రబెల్లి



హనుమకొండ, జులై 29: భారీ వానలు తగ్గు ముఖం పట్టినా ప్రకృతి సృష్టించిన బీభత్సానికి వరద ఉధృతి కొనసాగుతున్నది. అందుకే భద్రకాళి బండ్ తెగింది. కొద్దిపాటి నష్టమే జరిగినా, వెంటనే అధికారులు అప్రమత్తమై తెగిన కట్టకు వెంటనే మరమ్మతు చేశారు. వరదలు మిగిల్చిన విషాదంలోనే పలువురు కొనసాగుతున్నారు. వరదల విషాదంలో మునిగినిన వారిని ఆదుకోవాలని అధికారులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కోరారు. బాధితులు పూర్తిగా ఉపశమనం పొందే వరకు అధికారులు వారి వెంట ఉండాలని, వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. (మిగతా 2లో..)

## కాళేశ్వరం త్రివేణీ సంగమం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి, ప్రాణహిత నదులు



భూపాలపల్లి: ఎగువన వర్షాలతో కాళేశ్వరం త్రివేణీ సంగమం వద్ద గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వరద పోటెత్తడంతో త్రివేణీ సంగమం వద్ద నీటిమట్టం 13.29 మీటర్లకు చేరింది. దీంతో పుష్కరఘాట్ మెట్ల నుంచి రోడ్డుపైకి వరద నీరు చేరింది.ఇక కాళేశ్వరం ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద. మేడిగడ్డ బ్యారేజీకి 13.37 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం. దీంతో 85 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దిగువన ఉన్న అన్నారం బ్యారేజీకి 5.11 లక్షల క్యూసెక్కుల వరద ప్రవహం వస్తుండటంతో 66 గేట్లు ఎత్తి 5.11 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కాగా, నిజాం సాగర్ ప్రాజెక్టుకు 20 క్యూసెక్కుల వరద వస్తున్నది. దీంతో అధికారులు నాలుగు గేట్ల ద్వారా వచ్చిన నీటిని వచ్చినట్లే విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 1404.66 అడుగుల వద్ద నీటిమట్టం ఉన్నది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులు. అదేవిధంగా 17.802 టీఎంసీల నీటికిగాను 17.311 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.

ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్ మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.
వేతనం : 15,000/- P.M. + TA DA Actual
Forward applications through WhatsApp to the following no
AP Contact
9441503772, 9000621111
TS Contact
9154958315,8886022523
మాస్టర్ కీ TV ఛానల్

Sneha TV
NEWS IS RIGHT

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరద నష్టం

# రూ.414 కోట్లు..

(మొదటి పేజీ తరువాయి)

సహాయ చర్యలు కొనసాగిస్తూ పునరావాస కేంద్రాలను నడపాలని సూచించారు. ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని, ఎవరూ భయపడాల్సిన పని లేదని మంత్రి ఎర్రబెల్లి స్పష్టం చేశారు. ప్రజలను ఆదుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. అప్పటి వరకు అధికారులంతా కలిసి కట్టుగా, సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ పనులన్నింటిని కలెక్టర్లు పర్యవేక్షించాలని దిశా నిర్దేశం చేశారు. శనివారం మంత్రి ఎర్రబెల్లి జిల్లాలోని పలు వరద ముంపు ప్రాంతాలను పరిశీలించారు. భద్రకాళి చెరువు కట్ట తెగిన ప్రాంతం, వడ్డేపల్లి చెరువును సందర్శించారు. తదుపరి భారీ వర్షాలతో జరిగిన నష్టాలపై హనుమకొండ కలెక్టరేట్‌లో వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, ఎంపీ పసునూరి దయాకర్, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపునేని నరేందర్, కూడా చైర్మన్ సుందర్ రాజు, కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, కమిషనర్ రిజ్వాన్ బాషా, వరంగల్ నగర పోలీస్ కమిషనర్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వరద బాధితులను కాపాడిన డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ టీం సభ్యులను మంత్రి ఎర్రబెల్లి అభినందించారు. వారికి ప్రశంసా పత్రాలు అందచేశారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఎప్పటికప్పుడు వరదల పరిస్థితిపై ఆరా తీస్తూ, సహాయ చర్యలు సమర్థవంతంగా అందేందుకు కృషి చేశారని చెప్పారు. అడగకుండానే రెండు ఆర్మీ హెలీ క్యాప్టర్లను పంపించారన్నారు. గత నాలుగైదు రోజులుగా నిరంతరం పని చేస్తోన్న అధికారులకు, రెస్క్యూ టీమ్‌ల సభ్యులకు అభినందనలు తెలిపారు. వర్షాల వల్ల తలెత్తే అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఎర్రబెల్లి ఆదేశించారు.

**వరద నష్టం ప్రాథమిక అంచనా 414 కోట్లు**

వరంగల్, హనుమకొండ జిల్లాల్లో వరద నష్టం ప్రాథమికంగా రూ.414 కోట్లుగా అధికారులు అంచనా వేశారు. వరంగల్ జిల్లాలో రూ.89 కోట్లు. హనుమకొండ జిల్లాలో రూ.146 కోట్లు, వరంగల్ మహానగరంలో రూ.179 కోట్లుగా నిర్ధారించారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెల్లడించారు. 36 పునరావాస కేంద్రాల ద్వారా 4వేల 668 మందికి సహాయం అందించామన్నారు. పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లు 207, పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లు 480 ఇండ్లుగా అధికారులు లెక్కించారని మంత్రి ఎర్రబెల్లి వివరించారు. త్వరలోనే వరద బాధితులకు పరిహారం చెల్లించే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదన్నారు. సీఎం కేసీఆర్‌తో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు.

**వరదలను విపక్షాలు రాజకీయం చేయొద్దు**

వరదలను కూడా రాజకీయాలకు వాడుకోవద్దని విపక్షాలకు మంత్రి ఎర్రబెల్లి హితవు చెప్పారు. చేతనైతే బాధితులకు సాయంగా నిలవాలే తప్ప, అవసర రాద్ధాంతాలకు పోవద్దన్నారు. వరద బాధితులకు అండగా నిలవాల్సిన సమయంలో కొందరు పలు పార్టీల పేరుతో వచ్చి రాజకీయం చేస్తున్నారని, అలాంటి చర్యలకు పాల్పడవద్దన్నారు.

## కౌంట్ డౌన్

(మొదటి పేజీ తరువాయి)

DS-SAR అనే సాటిలైట్ తోపాటు మరో ఆరు ఉపగ్రహాలను పంపేందుకు PSLV.. సి56 కమర్షియల్ రాకెట్ ప్రయోగం ఆదివారం ఉదయం 6.31 గంటలకు జరగనుంది. ఇందుకోసం కౌంట్ డౌన్ ప్రక్రియ మొదలైంది.

**PSLV C56 ద్వారా కక్ష్యలోకి వెళ్లే ఉపగ్రహాలు ఇవే..**

సింగపూర్ దేశానికి చెందిన డీఎస్ -ఎస్ ఏ ర్ అనే 351.9 కేజీలు బరువు కలిగిన భూ పరిశీలన ఉపగ్రహం ఈ ప్రయోగంలో ప్రధానమైనది. అదేవిధంగా దీనితో పాటు 23. 58 కేజీలు బరువు ఉన్న ఆర్కేడ్ సాటిలైట్ మరియు 23 కేజీలు బరువు ఉన్న వెలాక్ -ఎఎమ్ సాటిలైట్ మరియు 12.8 కేజీలు బరువు ఉన్న ఆర్బ12 స్పైడర్ ఉపగ్రహాలతో పాటు మరో మూడు నానో ఉపగ్రహాలు ,గెలుసియా-2 ,స్కూప్-2, మరియు నులియన్ అనే నానో ఉపగ్రహాలను ఇందులో అమర్చి ఇస్రో శాస్త్రవేత్తలు పిఎస్ఎల్వి- సి 56 రాకెట్ ప్రయోగం ద్వారా పూర్తి విదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన PSLV C 56 రాకెట్ ప్రయోగం ద్వారా విదేశీ ఉపగ్రహాలను ఎర్త్ ఆర్బిట్ లోకి విజయవంతంగా పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటికే షార్ లో రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు పూర్తి చేశారు.

## కాళేశ్వరం త్రివేణీ సంగమం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి, ప్రాణహిత నదులు

భూపాలపల్లి: ఎగువన వర్షాలతో కాళేశ్వరం త్రివేణీ సంగమం వద్ద గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వరద పోటెత్తడంతో త్రివేణీ సంగమం వద్ద నీటిమట్టం 13.29 మీటర్లకు చేరింది. దీంతో పుష్కరఘాట్ మెట్ల నుంచి రోడ్డుపైకి వరద నీరు చేరింది. ఇక కాళేశ్వరం ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద. మేడిగడ్డ బ్యారేజీకి 13.37 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం. దీంతో 85 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దిగువన ఉన్న అన్నారం బ్యారేజీకి 5.11 లక్షల క్యూసెక్కుల వరద ప్రవహం వస్తుండటంతో 66 గేట్లు ఎత్తి 5.11 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కాగా, నిజాం సాగర్ ప్రాజెక్టుకు 20 క్యూసెక్కుల వరద వస్తున్నది. దీంతో అధికారులు నాలుగు గేట్ల ద్వారా వచ్చిన నీటిని వచ్చినట్లే విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 1404.66 అడుగుల వద్ద నీటిమట్టం ఉన్నది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులు. అదేవిధంగా 17.802 టీఎంసీల నీటికిగాను 17.311 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.

# గోదావరి మరింత ఉగ్రరూపం

**భద్రాచలం వద్ద 3వ, కాటన్ బ్యారేజీ వద్ద 2వ ప్రమాద హెచ్చరికలు కొనసాగింపు**

**అంతకంతకూ పెరుగుతున్న నీటి ఉధృతితో ఆందోళన**

**సురక్షిత ప్రాంతాలకు ముంపు, లంక గ్రామాల ప్రజలు**



భద్రాచలం : గోదావరి నది వరద ఉధృతి అంతకంతకూ పెరుగుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాలతో శనివారం వరద ప్రవాహం మరింత ఎక్కువైంది. దీంతో, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాలోని ముంపు మండలాలు, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోని పలు లంక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వరద బాధితులు సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు కొందరు స్వచ్ఛందంగా తరలి వెళ్లారు. మరికొందరిని అధికారులు తరలించారు. ఇంకొందరు తమ గ్రామాలకు సమీపంలోని ఎత్తైన ప్రాంతాల్లోనూ, కొండలపైనా తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకొని అక్కడికి తరలివెళ్లారు. పునరావాస కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కరువవ్వడంతో వరద బాధితులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక, ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. భద్రాచలం వద్ద 55.90 అడుగులు, కాటన్ బ్యారేజీ వద్ద 15 అడుగుల నీటిమట్టం నమోదైంది. కాటన్ బ్యారేజీ నుంచి సముద్రంలోకి 14,80,093 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పోలవరం ఎగువ కాఫర్ డ్యామ్ వద్ద నీటిమట్టం 35 మీటర్లకు చేరింది. దిగువకు 12.80 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడిచిపెడుతున్నారు. పోలవరం ముంపు మండలాలైన అల్లూరి సీతారామరాజు జిల్లాలోని విఆర్.పురం, కూనవరం, చింతూరు, ఎటపాకల మండలాలను వరద చుట్టుముట్టింది. స్థానికంగా వరుణుడు కరుణించినా ఎగువ నుంచి గోదావరి, శబరి ప్రవాహాలు పెరగడంతో వందల గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. కూనవరం మండలంలోని దాదాపు అన్ని గ్రామాలనూ వరద నీరు చుట్టుముట్టింది. ఇప్పటికే ఈ మండలంలోని పది పంచాయతీల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇన్వర్టర్, సోలార్ పవర్ పాడైపోవడంతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఏలూరు జిల్లాలోని కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో అత్యధిక గ్రామాలు వరద ముంపులో చిక్కుకున్నాయి. ఇప్పటికే 31కుపైగా గ్రామాలను వరద నీరు చుట్టుముట్టింది. 2,700 కుటుంబాలు పునరావాస కేంద్రాలకు, గుట్టలు, కొండలపైకి తరలివెళ్లారు. వరద పెరుగుతుండడంతో ప్రధాన రహదారులపైకి వరద నీరు చేరి గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పోలవరం కాఫర్ డ్యాం వద్ద మరో రెండు మీటర్ల వరద పెరిగితే ఈ రెండు మండలాల్లోని అత్యధిక గ్రామాలు వరద ముంపులో చిక్కుకోనున్నాయి.

ప్రకాశం బ్యారేజీకి తగ్గిన వరద

ప్రకాశం బ్యారేజీకి వరద ప్రవాహం తగ్గింది. ఈ బ్యారేజీకి ఉదయం నుంచి 1.78 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చింది. మొత్తం అన్ని గేట్లూ ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు. సాయంత్రానికి 1.30 లక్షల క్యూసెక్కులకు ప్రవాహం తగ్గింది. తెలంగాణలోని ఖమ్మం, నల్గండ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలతోపాటు పులిచింతల దిగువన, ప్రకాశం బ్యారేజి ఎగువన కురిసిన వర్షాలతో మున్నేరు, కట్టలేరు, బుడమేరు, పాలేరు తదితర ప్రాంతాల నుంచి వరద ప్రవాహం వస్తోంది. అయితే, గత రెండు రోజుల కన్నా ఉధృతి తగ్గింది. ప్రస్తుతం పంట కాలువలకు నీటి విడుదల నిలిపివేశారు. పులిచింతలలో మాత్రం నీటిమట్టం పెరుగుతోంది. సాగర్‌కు దిగువన, పులిచింతల ఎగువన కురిసిన వర్షాలతో 50 వేల క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. పులిచింతలలో గరిష్ట నీటి నిల్వ 45.77 టిఎంసిలు కాగా, శనివారం రాత్రికి 30.74 టిఎంసిల నీటి నిల్వ ఉంది.

# కేంద్రం నిద్రపోతోందా?

(మొదటి పేజీ తరువాయి)

అక్కడ శాంతి నెలకొందని కేంద్ర ప్రభుత్వం చెబుతోందని, అదే నిజమైతే ప్రజలు తమ సొంత గూటికి ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. మణిపూర్‌కు శాంతి కావాలని, అందుకు ముఖ్యమంత్రి బీరెన్ సింగ్‌ను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం 16 పార్టీలకు చెందిన 20 మంది ప్రతిపక్ష ఎంపీలు శనివారం మణిపూర్‌కు చేరుకున్నారు. పది మంది చొప్పున రెండు బృందాలుగా ఏర్పడి మణిపూర్‌లోని హింసాత్మక ప్రాంతాలను, సహాయ కేంద్రాలను సందర్శించారు. అక్కడ బాధితులను కలిసి వారి బాధలను విన్నారు. బాధితులు తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకుంటూ కన్నీరు మున్నీరు అయ్యారు. ప్రతిపక్ష ఎంపిలు తమ మద్దతును ప్రకటించారు. మణిపూర్‌లో శాంతి, సాధారణ పరిస్థితులు తిరిగి నెలకొనేంత వరకు మణిపూర్ ప్రజలకు అండగా ఉంటామని ఎంపిలు పేర్కొన్నారు. అలాగే కుకీ, మెయితీ తెగల నాయకులను కూడా కలిశారు. ఎంపిలు అధిర్ రంజన్ చౌదరి, ఫూలో దేవి నేతమ్ (కాంగ్రెస్), కనిమొళి (డిఎంకె), సుస్మిత సేన్ (టిఎంసి), ఎఎ రహీం (సిపిఎం), పి.సంతోష్ కుమార్ (సిపిఐ), మనోజ్ కుమార్ ఝా (ఆర్‌జెడి), జావిద్ అలీ ఖాన్ (ఎస్‌పి), డి.రవి కుమార్, తిరుమవలవన్ (విసికె)లతో కూడిన ఇండియా కూటమి బృందం చురచంద్‌పూర్ కళాశాలలోని బాయ్స్ హాస్టల్‌లో ఏర్పాటు చేసిన సహాయక శిబిరాన్ని సందర్శించింది. అక్కడ బాధితులతో మాట్లాడిన అనంతరం, కుకీ నాయకులు, పౌర సమాజ సభ్యులను కలుసుకుంది. అటు పిమ్మట బిష్ణుపూర్ జిల్లాలోని మోయిరాంగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాన్ని సందర్శించింది. బాధితులను ముఖ్యంగా చిన్నారులు, మహిళలను కలుసుకొని వారి సమస్యలను తెలుసుకుంది. ఆ తరువాత హింసాత్మక ప్రాంతాలను సందర్శించింది. ఎంపిలు రాజీవ్ రంజన్ సింగ్, అనిల్ ప్రసాద్ హేగ్డే (జెడియు), గౌరవ్ గోగోయ్ (కాంగ్రెస్), పి.పి మహ్మద్ ఫైజల్ (ఎన్‌సిపి), ఈ.టి మహ్మద్ బషీర్ (ఐయుఎంఎల్), ఎన్.కె ప్రేమ్‌చంద్రన్ (ఆర్ఎస్‌పి), సుశీల్ గుప్తా (ఆప్), అరవింద్ సావంత్ (శివసేన, ఠాక్రే), మహువా మాఝీ (జెఎంఎం), జయంత్ చౌదరి (ఆర్ఎల్‌డి)లతో కూడిన మరో ఇండియా కూటమి బృందం చురచంద్‌పూర్‌లోని డాన్ బాస్కో స్కూల్‌లోని సహాయ శిబిరాన్ని సందర్శించింది. అక్కడ ప్రజలతో మాట్లాడి వారి గోడును ఆలకించింది. అటు పిమ్మట ఇంఫాల్ ఈస్ట్ జిల్లాలోని అకంపేట్‌లోని ఐడిల్ గర్ల్స్ కాలేజీ, ఇంఫాల్ వెస్ట్‌లోని లంబోయిఖోంగాంగోన్‌లోని సహాయక శిబిలను సందర్శించింది. కుకీ, మెయితీ కమ్యూనిటీ సభ్యులను ఈ బృందం కలుసుకుంది. బాధితులను పరామర్శించిన అనంతరం అధిర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ మణిపూర్‌లో జాతుల మధ్య ఘర్షణలు దేశ ప్రతిష్టను మాత్రమే కాదు, యావత్ ఈశాన్య ప్రాంత ప్రతిష్టను మంటగలిపాయని అన్నారు. జాతి ఘర్షణల బాధితులను కలవడానికి, సమస్యను తెలుసుకునేందుకు తాము ఇక్కడకు వచ్చాము. హింసకు ముగింపు పలకాలని, శాంతిని త్వరగా పునరుద్ధరించాలని కోరుకుంటున్నాము. మణిపూర్‌లో ఏమి జరుగుతుందో ప్రపంచం మొత్తం గమనిస్తోందని అన్నారు. కేంద్రం సిబిఐ దర్యాప్తు గురించి మాట్లాడుతుంది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు నిద్రపోతుందా? అని ప్రశ్నించారు. మణిపూర్‌లో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. మణిపూర్ ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. వారు ప్రభుత్వంపై పూర్తిగా నమ్మకం కోల్పోయారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం వారికి అందడం లేదని అన్నారు. ఇప్పటి వరకు మణిపూర్‌లో పర్యటించే తీరికే ప్రధాని మోడీకి లేకపోయిందని విమర్శించారు. టిఎంసి ఎంపి సుస్మితా దేవ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫమైందని అన్నారు. ముఖ్యమంత్రి బిజెపి మనిషి కనుక ఆయనను తొలగించటం లేదు. పోయిన ప్రజల ప్రాణాలకు, మణిపూర్ హింసకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆమె అన్నారు. అత్యాచార బాధితురాలిని కలిసిన తరువాత డికెఎం ఎంపి కనిమొళి మాట్లాడుతూ కుమార్తెను వేధింపులకు గురిచేసి, అత్యాచారం చేయడం, అదే రోజుతన భర్త, కొడుకును కోల్పోయి బోరుమని రోదిస్తున్న ఆ మహిళ బాధ వర్ణనాతీతం అని అన్నారు. కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోరు మీడియాతో మాట్లాడుతూ.. మణిపూర్‌లో శాంతి నెలకొందని కేంద్ర ప్రభుత్వం చెబుతోందని, అదే నిజమైతే ప్రజలు సహాయక శిబిరాల్లో ఎందుకు మకాం వేసి తమ ఇళ్లకు ఎందుకు వెళ్లలేకపోతున్నారని ప్రశ్నించారు.

నేడు గవర్నర్‌తో ప్రతిపక్ష ఎంపిలు భేటీ

నేడు (ఆదివారం) రాజ్‌భవన్‌లో మణిపూర్ గవర్నర్ అనుసూయా ఉకేతో ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపిలు భేటీ కానున్నారు. శనివారం చురచంద్‌పూర్, ఇంఫాల్‌లో వివిధ సహాయక శిబిరాలను సందర్శించిన ఎంపిలు, ఆదివారం గవర్నర్‌ను కలిసి తమ మణిపూర్ హింసపై చర్చించనున్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న పరిస్థితి, శాంతిని నెలకొల్పడానికి సాధ్యమయ్యే చర్యల గురించి చర్చిస్తారు.

సహాయక శిబిరాన్ని సందర్శించిన గవర్నర్

ప్రతిపక్షాలు మణిపూర్‌లో పర్యటిస్తున్న నేపథ్యంలో మణిపూర్ గవర్నర్ అనుసూయా ఉయికే చురచంద్‌పూర్‌లోని సహాయక శిబిరాన్ని సందర్శించి చిన్నారులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. మెయితీ, కుకీ కమ్యూనిటీల మధ్య బంధాన్ని దెబ్బతీసిన ద్వేషం, అపనమ్మకాన్ని అంతం చేయడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.

## ఎఐతో ఉద్యోగాలు ఊడటం ఖాయం

**చాట్‌జిపిటి సృష్టికర్త శామ్ ఆల్ట్‌మన్**



న్యూఢిల్లీ : కృత్రిమ మేధా (ఎఐ) వల్ల ఉద్యోగాలు ఊడటం ఖాయమని చాట్‌జిపిటి సృష్టికర్త, ఓపెన్ ఎఐ సిఇఒ శామ్ ఆల్ట్‌మన్ అన్నారు. ఎఐతో ఉద్యోగాలు ప్రమాదంలో పడుతాయని స్వయంగా ఆల్ట్‌మన్ పేర్కొనడం ఆందోళకరం. గతేడాది నవంబర్‌లో అందుబాటులోకి వచ్చిన చాట్‌జిపిటి అనూహ్య ఆదరణ సొంతం చేసుకుందన్నారు. మరింత మెరుగవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అలాగని ఎఐ టూల్స్ అన్నీ పరిపూర్ణం కావన్నారు. వాటికీ కొన్ని పరిమితులు ఉన్నాయన్నారు. అట్లాంటిక్ సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆల్ట్‌మన్ మాట్లాడుతూ.. మానవాళిపై ఎఐ ప్రభావం పూర్తిగా సానుకూలంగా ఉండకపోవచ్చని స్పష్టం చేశారు. ఎఐ గణనీయమైన పురోగతిని చూపించినప్పటికీ, ఇది సమాజానికి సవాళ్లను కూడా విసురుతోందన్నారు. ఉపాధి మార్కెట్‌కు అంతరాయం కలగకుండా సానుకూలంగా ఉపయోగించేలా జాగ్రత్తలు తీసుకోవడం అవసరమని పేర్కొన్నారు. చాట్‌జిపిటి కంటే మరింత శక్తివంతమైన ఎఐని సృష్టించే సామర్థ్యం ఓపెన్ ఎఐకి ఉందని ఆల్ట్ మాన్ వెల్లడించాడు. కానీ ఆ టూల్స్ ఇప్పట్లో విడుదల చేయకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఊహించని పరిణామాలను ఎదుర్కోవడం కష్టంగా ఉందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పట్ల భారత్ కూడా ఉత్సాహంగా ఉండటం ప్రశంసనీయమన్నారు. దేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్స్‌కు సపోర్ట్ ఇవ్వడానికి ఓపెన్‌ఎఐ ప్రణాళికలను రూపొందించామన్నారు. కఅత్రిమ మేధ కేవలం మానవ ప్రయత్నాలకు తోడ్పడుతుందని, ఉద్యోగాలను భర్తీ చేయదని కొద్ది మంది నిపుణులు అభిప్రాయపడుతుండగా.. ఆల్ట్‌మన్ మాత్రం ఉద్యోగాలు ఖచ్చితంగా ప్రభావితమవుతాయని స్పష్టం చేయడం ఆందోళకరం.

## ఘనంగా మొహరం పండుగ

తాండూర్ ప్రజా పలన ప్రతినిధి : తాండూర్ నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో మొహరం పండుగను ప్రజలు వైభవంగా జరుపుకున్నారు పండుగ సందర్భంగా వారు వారం రోజులపాటు పీరకూర్చోబెట్టి మోగులాల్లి , పద్మమ్మ పీర్లను కూర్చోబెట్టి పండుగను రోజు వైభవంగా జరుపుకున్నారు బషీరాబాద్ తాండూర్ మండలం వివిధ బషీరాబాద్ నవంది గ్రామాలలో పీర్ల పండుగలను వైభవంగా జరుపుకున్నారు గ్రామంలో వైభవంగా పండుగ జరిగింది. వారం పండుగ సందర్భంగా ఆటపాటలతో వైభవంగా జరుపుకున్నారు. శుక్రవారం రాత్రి పండుగ సందర్భంగా ఊరేగింపు జరిగింది.

## ఉప్పల్లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పర్యటనలో ఫ్లెక్సీల గొడవలు



మేడిపల్లి, జూలై 29 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పర్యటన నిమిత్తం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి రేవంత్ రెడ్డికి స్వాగతం పలికేందుకు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది,ఇట్టి ఫ్లెక్సీలను స్థానిక కార్పొరేటర్ ఎం. రజిత పరమేశ్వర్ రెడ్డి వర్గీయులు చించేసి, రాగిడి లక్ష్మారెడ్డి అనుచరుల పై దాడి చేయడంతో పాటు నరేష్ అనే దళితున్ని దళిత వర్గానికి చెందిన వాన్ని దూషిస్తూ వెంటబడి ఆగ్రహంతో ఊగిపోతూ అతని పై దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇట్టి విషయమై నరేష్ తనపై దాడికి పాల్పడిన వారిపై స్థానిక ఉప్పల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫ్లెక్సీలో గొడవను చిత్రీకరిస్తున్న ఓ జర్నలిస్టుపై కూడా రజిత పరమేశ్వర్ రెడ్డి వర్గీయులు దాడికి పాల్పడడం జరిగింది.తనపై దాడికి పాల్పడ్డ రజిత పరమేశ్వర్ రెడ్డి వర్గీయులపై జర్నలిస్టు కూడా ఉప్పల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.రజిత పరమేశ్వర్ రెడ్డి వర్గీయుల దాడిలో ఓ పోలీస్ కానిస్టేబుల్ కూడా కింద పడిపోయారు.

## తల్లాడలో మొహరం వేడుకల్లో దయానంద్ హాజరు..



తల్లాడ, జులై 29 (ప్రజా పాలన న్యూస్): మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకొని నవరాత్రులలో భాగంగా శనివారం తల్లాడలో ముస్లిం సోదరులు పీర్ల సావిడి వద్ద కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరయ్యారు. తల్లాడ పట్టణంలోని వెలుగు ఆఫీస్ సమీపంలో పీర్లసావిడి వద్ద గత తొమ్మిది రోజులుగా ముస్లిం సోదరులు హెూమగుండాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పీర్లను చేత పట్టుకుని డప్పు, వాయిద్యాలు, మేళ్లతాళ్లల నడుమ తల్లాడ పట్టణంలోని పురవీధుల్లో ఊరేగించారు. పీర్ల ముజావర్ షేక్. ఈశూబ్ ఆధ్వర్యంలో ముస్లిం యువకులు, మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి నృత్యాలు చేశారు. అనంతరం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాప సుధాకర్, దగ్గుల నాగిరెడ్డి, పైడిపల్లి రవి, షేక్ యూసుబ్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలి

### జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



ఆసిఫాబాద్ జిల్లా జూలై 29 (ప్రజాపాలన,ప్రతినిధి) :తుంపల్లి మొరంవాగులో గల్లంతయిన కౌశిక్, మోహన్ ల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. శనివారం ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి వాగు వద్ద, బాలేశ్వర ఆలయం వద్ద గాలింపు చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు వేగవంతం చేయాలన్నారు. గాలింపు చర్యల్లో భాగంగా పెద్దవాగు ద్వారా కాగజ్ నగర్ వరకు గాలింపు కొనసాగుతుందన్నారు. ఎక్కడికక్కడ వాగు పరివాహక ప్రాంతాల్లోని అధికారులు గాలింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గల్లంతయిన వారిని కనుక్కోవడానికి అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో వర్షాలు కురిసినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రాంతాల్లో సంచరించేటప్పుడు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్ తహసిల్దార్ రామ్మోహన్ రావ్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మీడియాను పాఠశాలల్లోకి అనుమతించకపోవడం సిగ్గుచేటు

### తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోట్ల మల్లేష్ యాదవ్, గోపతి సత్తయ్య





మంచిర్యాల బ్యూరో, జూలై29, ప్రజాపాలన: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తీసుకెళ్లే మీడియాను ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లోకి అనుమతించ కూడదని సర్క్యులర్ జారీ చేయడం సిగ్గుచేటు అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోట్ల మల్లేష్ యాదవ్, గోపతి సత్తయ్యలు శనివారం ఒక పత్రికా ప్రకటనలో విమర్శించారు. మీడియాను అనుమతించకపోవడానికి పాఠశాలలో అంతలా ఏం జరుగుతుందని వారు ప్రశ్నించారు. ఇదివరకే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారీతిగా వ్యవహరిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ అరకొర సౌకర్యాలతో పేద విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నాయని అన్నారు. ఇప్పుడు మీడియాను పాఠశాలల్లోకి అనుమతించకపోతే వాళ్ల ఆగడాలు మితిమీరిపోయే ప్రమాదం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలల్లోకి మీడియాను అనుమతించకపోవడానికి కారణమేంటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మీడియా స్వేచ్ఛను హరించే ప్రయత్నం చేస్తుందని జర్నలిస్ట్ సంఘాలు చూస్తూ ఊరుకోవని హెచ్చరించారు. ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన వచ్చేస్తామని హెచ్చరించారు.

## జమలాపురం శ్రీ వెంకటేశ్వరునికి ఘనంగా పూజలు



ఎర్రుపాలెం,జులై 29: (ప్రజా పాలన ప్రతినిధి):తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అర్చకులు మురళీ మోహన్ శర్మ,చక్రధర్ శనివారం పంచా మృతాలతో సర్వాంగాభిషేకం ఘనంగా నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పట్టు వస్త్రములు ధరింపజేసి,ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. శనివారం కావడంతో ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలోతరలి వచ్చి స్వామి వారిని అమ్మ వార్లను దర్శించు కున్నారు.తెల్లవరు జామున నుండే ఆలయంలో పండితులు విజయ్ కృష్ణ,అనంత సయనాచార్యులు,వసంత కుమార్ శర్మ,సాయి అభిలాష్ శర్మ సుప్రభాత సేవ,వేద పారాయణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.వచ్చిన భక్తులు స్వామి వారి ఆలయంతోపాటుగా అన్ని ఉప ఆలయాలను దర్శించుకున్నారు.స్వామి వారికి అలివేలు మంగా, పద్మావతి అమ్మవారితో నిత్య కళ్యాణం భక్తుల సమక్షంలో అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందించారు. మహిళా భక్తులు పొంగళ్ళు చేసి స్వామి వారికి నివేదించి తమ మొక్కులు తీర్చుకున్నారు.నూతన వాహనముల యజమానులు తమ వాహనాలకు స్వామివారి ఆలయ సన్నిధిలో పూజలు నిర్వహించు కున్నారు.పద్మావతి ఆలయ అర్చకులు మారుతి రఘు రామకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ స్వామి వారిని దర్శించు కున్న భక్తులందరూ పద్మావతి అమ్మ వారి ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించు కోవాలని అలా దర్శించు కుంటేనే జమలాపురం యాత్ర సఫలీకృతం అవుతుందని భక్తులకు తెలిపారు.ఆలయం ముందు భావి దగ్గర స్నానాలు చేసే భక్తులు దుస్తులు మార్చుకోవటానికి కూడా ఆలయ అధికారులు ఎటువంటి ఏర్పాటు చేయక పోవడంతో స్నానాలు చేసిన మహిళలు అసహనానికి గురయ్యారు.ఆలయానికి వచ్చిన భక్తులకు బాత్ రూముల సౌకర్యాలు లేక ఆరు బయట బహిరంగ ప్రదేశాల్లోనే మహిళలు, పురుషులు మూత్ర విసర్జన చేయాల్సివస్తుంది.వచ్చిన భక్తుల ఇబ్బంది లను,వారానికి ఒకసారి వచ్చే అధికారులు గదుల్లో కూర్చోకుండా ఆలయ ప్రాంతాలను పరిశీలించాలని,భక్తులకు కలిగే ఇబ్బందులను గమనించాలని భక్తులు, గ్రామస్తులు కోరుతున్నారు. శనివారం భక్తులు వేలాదిగా ఆలయానికి వస్తుంటే అధికారులు గదుల్లో కూర్చొని ఏం చేస్తున్నారొ అర్థం కాని విషయంగా ఉంది.ఈ విషయాలపై ఎన్నిసార్లు దేవాదాయ శాఖ ఉన్నత అధికారుల దృష్టికి,ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకు వచ్చిన ఫలితం లేకుండా పోతుంది.ప్రభుత్వం వెంటనే ఈ ఆలయానికి పాలక మండలిని ఏర్పాటుచేయాలని అలా పాలక మండలి ఏర్పాటుతోనైనా ఇక్కడ పనిచేసే అధికారులు భక్తుల ఇబ్బందులను గుర్తిస్తారని గ్రామస్తులు, భక్తులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఉప్పల్లో ఎలివేటడ్ కారిడార్ రోడ్డును పరిశీలించిన టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



మేడిపల్లి, జూలై 29 (ప్రజాపాలన ప్రతినిధి):తెలంగాణ ప్రజలు వరదల్లో మునుగుతుంటే సీఎం కేసీఆర్ పార్టీ ఫిరాయింపులపై దృష్టిపెట్టారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి విమర్శించారు. ఉప్పల్-నారపల్లి ఎలివేటడ్ కారిడార్ రోడ్డును రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ కారిడార్ పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల ప్రాణాలు అంటే కేసీఆర్ సర్కార్కు లెక్క లేదా? అని నిలదీశారు. ఎలివేటెడ్ కారిడార్ పనులను సకాలంలో పూర్తి చేయకుంటే జోనల్ ఆఫీసుల నుంచి సెక్రటరియేట్ వరకు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎలివేటెడ్ కారిడార్ పనులు సకాలంలో కాకపోవడంతో ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి తెలిపారు. కారిడార్ నిర్మాణ పనుల్లో ఎందుకు జాప్యం జరుగుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి నేషనల్ హైవేస్ అథారిటీ, ఆర్ అండ్ బీ, జీహెచ్ ఎంసీ ఇంజినీరింగ్ అధికారులతో ప్రత్యక్షంగా, ఫోన్‌లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేకల శివారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, పసుల ప్రభాకర్ రెడ్డి, కంది ఆగి రెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు

### పద్మశాలి మహిళా నాయకుల సన్మానం



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 29) : పద్మశాలి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన ఇరుకుల్లా ఆంజనేయులు కు ఆసిఫాబాద్ పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ పద్మశాలీల ఐక్యత కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సంఘం బలోపేతానికి అందర్నీ కలుపుకొని శయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ మహిళా అధ్యక్షురాలు మాజీ ఎంపీటీసీ, ఇరుకుల్ల మంగ, మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శి,రాంపల్లి విజయ, చెన్నూరి సునీత, కోశాధికారి జంజిరాల పుష్పలత, సభ్యులు జయ, సుజాత, సుశీల,స్వప్న, లావణ్య, రోజా, సుశీల,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి సంజయ్



సైదాపూర్ ప్రజా పాలన జూలై 29 :బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ శ్రీ బండి సంజయ్ కుమార్ గారిని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారిచేసిన జాతీయ అధ్యక్షులు శ్రీ జేపీ నడ్డా గార్కి కృతజ్ఞతలు తెలయజేస్తూ,బండి సంజయ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు బీజేపీ వె- సైదాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద బాణాసంచా కాల్చి, స్వీట్స్ పంచి సంబరాలు జరుపుకున్నారు .ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ జంపాల సంతోష్, ప్రధాన కార్యదర్శి గాజుల రమేష్,బీజేపీ జిల్లా నాయకులు కొలిపాక తిరుపతి, మోర్చాల అధ్యక్షులు నెల్లి శ్రీనివాస్, సందుపట్ల రవీందర్ రెడ్డి,మునిపాలా అశోక,వెనగంటి రాజు, వంగ సాగర్, గుర్రం ఎల్లయ్య గౌడ్, సద్గుణ చారీ, బండ శివనందరెడ్డి,ఆవుల కృష్ణ ప్రసాద్, నెల్లి రవి చందు తదితరులు పాల్గొన్నారు

## కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ కు వినతి



మేడిపల్లి, జూలై 29 (ప్రజాపాలన ప్రతినిధి):హబ్సిగూడ డివిజన్లోని వెంకటరెడ్డి నగర్ కాలనీవాసులు స్థానిక కార్పొరేటర్ బిజెపి జిహెచ్ఎంసి ఫ్లోర్ సెక్రెటరీ కక్కిరేణి చేతన హరీష్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు వారి గల్లీలో సమస్యలు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా గల్లీలో రోడ్డు మొత్తం పాడైపోయి గుంతలు ఏర్పడ్డాయని వర్షపు నీరు డ్రైనేజీ నీరు ఆగి చాలా ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. మంచినీటిలో కలుషిత జలాలు కలుస్తున్నాయని డ్రైనేజీ రిపేరు చేయించాలని కాలనీవాసులు కార్పొరేటర్ కు విన్నవించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి త్వరలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శంకరయ్య, పారుపల్లి హనుమంతరావు, పీసరి శంకర్, మల్లికార్జున గౌడ్, శశిధర్ ,బాస్కర్ ,శ్యామ్,శ్రీనివాస్,రాకేష్, జావేద్ ,బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి తదితరులు పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

**సంపాదకీయం**

**ఆదివారం 30, జులై 2023**

# మణిపూర్‌లో జాతుల ముసలం

భారత ప్రభుత్వానికి ఏమయింది? మణిపూర్ సంక్షోభం విషయంలో ఎందుకలా వ్యవహరిస్తోంది? సరైన నిర్ణయాలు సకాలంలో తీసుకోలేక పోవడానికి కారణమేమిటి? జాతుల ఘర్షణలో మణిపూర్ దగ్ధమవుతుంటే కేంద్రం ప్రవర్తిస్తున్న తీరు రాజ్యాంగ విహితంగా ఉన్నదా? (బాహ్య దురాక్రమణల నుంచి, అంతర్గత కల్లోలాల నుంచి రాష్ట్రాలను రక్షించడం కేంద్ర ప్రభుత్వ కర్తవ్యమని అధికరణ 356 నిర్దేశించలేదూ?) మణిపూర్‌లో సంభవిస్తున్నది అప్పుడప్పుడు జరిగే కొట్లాటలు కానేకావుబీ సంఘ వ్యతిరేక శక్తుల నేరాలు అంతకన్నా కావుబీ యాదృచ్ఛిక హత్య, అత్యాచార ఉదంతాలూ కావుబీ దొమ్మీలు కావు, దోపిడీలూ కావు. కుండబద్దలు కొట్టినట్టు చెప్పాలంటే మణిపూర్ విషాదం జాతి సంహారం లేదా జాతి ప్రక్షాళనకు ఆరంభమే. అవును, సందేహం లేదు. జాతి ప్రక్షాళన (ఎథ్నిక్ క్లీన్సింగ్) ఒక భయానక పదబంధం. ఇప్పుడది భారత్‌ను వెన్నాడుతోంది, పీడిస్తోంది. జాతి పరంగా ఒక సజాతీయ భౌగోళిక ప్రాంతాన్ని నెలకొల్పేందుకై అవాంఛిత ఉపజాతి సభ్యులను (దేశ బహిష్కృతులను చేయడం, స్థాన చలనం కలిగించడం లేదా మూకుమ్మడిగా హతమార్చడం ద్వారా) సంపూర్ణంగా వదిలించుకోవడమే జాతి ప్రక్షాళన అని హిస్టరీ.కామ్ వెబ్‌సైట్ ఎడిటర్స్ నిర్వచించారు. ఎథ్నిక్ క్లీన్సింగ్‌కు ఉదాహరణలుగా మొదటి ప్రపంచయుద్ధ కాలంలో ఆర్మీనియన్ల ఊచకోత, రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో అరవై లక్షల మంది యూరోపియన్ యూదుల మారణహోమంను చరిత్రకారులు పేర్కొంటారు. ఐరోపాలో సెర్బియా, కొన్ని ఆఫ్రికన్ దేశాలు కూడా జాతి ప్రక్షాళనను చవి చూశాయి. స్వాతంత్ర్యానికి పూర్వం ఒక సంస్థానంగా ఉన్న మణిపూర్‌ను ఒక రాష్ట్రంగా భారత రాజ్యాంగం గుర్తించింది. మూడు ప్రధాన జాతుల వారికి మణిపూర్ నెలవు. మెయితీలు (నలభై శాసనసభ నియోజకవర్గాలు ఉన్న) ఇంఫాల్ లోయలో అత్యధికంగా ఉన్నారు. కుకీ–జోమీలు (పది అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్న) నాలుగు కొండ ప్రాంతాల జిల్లాల్లో అత్యధికంగా ఉన్నారు. నాగాలు మరో నాలుగు కొండ ప్రాంతాల జిల్లాల్లో ఉన్నారు (ఈ జిల్లాల్లో మరో పది శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయి). ఏ రాజకీయపక్షం తరపున ఎన్నికయినా ప్రతి శాసనసభ్యుడు తన సొంత తెగ వారి పక్షానే ఉండడం కద్దు. మెయితీలే అధిక సంఖ్యాకులు కనుక వారే రాష్ట్ర పాలకులు. ఈ రోజు నాకు అందిన నివేదికలు, నేను చదివిన మీడియా కథనాల ప్రకారం మెయితీలు అత్యధికంగా ఉన్న ఇంఫాల్ లోయలో కుకీ–జోమీలు ఎవరూ లేరు. కుకీ –జోమీల ప్రాబల్యం ఉన్న ప్రాంతాలలో మెయితీలు ఎవరూ లేరు. ప్రభుత్వోద్యోగులు అయిన మెయితీలు కూడా కుకీల ప్రాంతాల్లో ఒక్కరూ లేకుండా పోయారని నాకు విశ్వసనీయ వర్గాలు చెప్పాయి. మణిపూర్‌ను సందర్శించిన బాబు వర్గీస్ అనే జర్నలిస్ట్ కరణ్ థాపర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'కొండ ప్రాంతాల్లో మెయితీలు ఎవరూ లేరుబీ ఇంఫాల్ లోయలో కుకీలు ఎవరూ లేరు మణిపూర్ ప్రజలు జనాభా పరంగా, భౌగోళికంగా విడిపోయారు' అని పేర్కొన్నాడు. గత రెండు నెలలుగా సంభవిస్తున్న హింసాకాండతో వందలాది కుటుంబాలు రక్షిత ప్రాంతాలకు తరలిపోయాయి. ముఖ్యమంత్రి, ఆయన మంత్రులు తమ అధికారిక నివాసాలలోని కార్యాలయాల నుంచే పని చేస్తున్నారని కూడా నాకు తెలిసింది. హింసాకాండ చోటుచేసుకున్న ప్రాంతాలకు వెళ్లి బాధితులను పరామర్శించడం జరగడం లేదు మంత్రుల మాట వారి గృహాలు, కార్యాలయాల ఇరుగు పొరుగు ప్రదేశాలలో మాత్రమే చెల్లుబాటు అవుతుందనేది స్పష్టం. మణిపూర్ ప్రజలలో ఏ సామాజిక వర్గం వారూ పోలీసులను విశ్వసించడం లేదు. కేంద్ర సాయుధ పోలీసు బలగాలు ఇటీవలి వరకు సంయమనంతో వ్యవహరించాయి. సైన్యానికి ఇచ్చిన ఆదేశాలు పరిమితమైనవి మాత్రమే. ఫలితంగా మే 3 నుంచి హత్యలు, దాడులు కొనసాగుతున్నాయి. అధికారిక వర్గాలు వెల్లడిస్తున్న హతులు, బాధితుల సంఖ్యలను ఎవరూ విశ్వసించడం లేదు. ఈ అల్లర్ల తీవ్ర బాధితులు మహిళలేనని మరి చెప్పనవసరం లేదు. ఘర్షణల ప్రాంతంలో దుర్బల ప్రజలను అవమానించడానికి, భయపెట్టడానికి అత్యాచారాన్ని ఒక ఆయుధంగా ఉపయోగించుకుంటున్నారు. చాలా మంది ఇటువంటి అవమానాలకు గురయ్యారు. కార్గిల్ వీరయోధుని భార్య కూడా అటువంటి వారిలో ఒకరు. మరింత ప్రమాదకర వాస్తవాన్ని మనం ఎటువంటి పరిస్థితులలోనూ విస్మరించకూడదు. ఎథ్నిక్ క్లీన్సింగ్ అనేది ఒకసారి ప్రారంభమయితే అతి ఒక అంటురోగంలా వ్యాపిస్తుంది. పొరుగు రాష్ట్రమైన మిజోరంలో మెయితీలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. రాష్ట్రాన్ని వదిలి వెళ్లాలని వారికి హెచ్చరికలు అందాయి. ఇప్పటికే మిజోరం నుంచి ఆరు వందల మంది మెయితీలు నిష్క్రమించినట్టు తెలుస్తోంది. మే 4న ఇద్దరు మహిళలపై అత్యాచార ఘటన మణిపూర్‌లోని విషమ పరిస్థితులకు అద్దం పడుతోంది. దుండగులు తమను బలవంతంగా తీసుకువెళుతుండగా పోలీసులు చూస్తూ ఉండిపోయారని బాధిత మహిళల్లో ఒకరు ఆరోపించారు. బాధితులు మే 18న మాత్రమే ఎఫ్ఐఆర్ దాఖలు చేయగలిగారు. మరో ఎఫ్ఐఆర్‌ను జూన్ 21న దాఖలు చేశారు. తమపై దౌర్జన్యానికి దిగిన గుంపులో, తన సోదరుల స్నేహితుడితో పాటు కొంత మందిని గుర్తించానని ఒక బాధితురాలు పేర్కొన్నారు. 75 రోజుల వరకు ఎటువంటి చర్య తీసుకోలేదు. ఎస్పి, డిజిపి, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఏమీ చేయలేదు. మే 4 ఘటన విషయమై జాతీయ మహిళా కమిషన్‌కు అమెరికన్ మణిపూర్ అసోసియేషన్ ఒక లేఖ రాసింది. ఆ విషయాన్ని జూన్ 19న మణిపూర్ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, డిజిపిలకు జాతీయ మహిళా కమిషన్ తెలియజేసింది. జాతీయ మానవ హక్కుల కమిషన్ దృష్టి ఈ సంఘటన పైకి పోనేలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే అటువంటి సంఘటన జరిగినట్టు తనకు తెలియనే తెలియదని అన్నారు! దేశానికి సిగ్గుచేటుగా పరిణమించినా అత్యాచార ఘటనకు సంబంధించిన వీడియో ఒకటి జూలై 19న వైరల్ అవడంతో అందరూ కలత నిద్ర నుంచి మేల్కొన్నారు. 1983లో అస్సాంలో నెల్లి ఊచకోతలపై పార్లమెంటులో చర్చ జరిగింది. జూలై 20న ప్రారంభమైన పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో మణిపూర్ సంక్షోభంపై ఏ నిబంధన కింద చర్చ జరపాలనే విషయమై ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య ఇంతవరకు ఏకాభిప్రాయం లేదు. గౌరవనీయ ప్రధానమంత్రి పార్లమెంటులో మణిపూర్‌పై ఒక ప్రకటన చేసే ప్రసక్తే లేదని అధికార పక్షం స్పష్టం చేస్తోంది. ఈ ప్రతిష్టంభనతో పార్లమెంటు సరిగా పనిచేయడం లేదు. ప్రజల పట్ల తన విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించడంలో పార్లమెంటు విఫలమయింది. పనిచేయని పార్లమెంటు, ఒక రాష్ట్ర ప్రభుత్వ నిష్క్రియాపరత్వం అధికరణ 356ను ఉపయోగించేందుకు విముఖత, జాతి ప్రక్షాళన, కొనసాగుతున్న హింసాకాండ– ఇంకా వేటిని ఈ దేశం భరించాలి? స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వర్ధిల్లే బహు జాతుల, బహు మతాల, బహు సంస్కృతుల, బహు భాషల జాతిని నిర్మించుకోవాలన్న మన గణతంత్ర రాజ్య సంస్థాపక తల్లుల, తండ్రుల ఆకాంక్షలు పూర్తిగా కుప్పకూలిపోయాయి.

# చట్ట సభల్లో బి'సి' బిల్లు చర్చకు వచ్చేనా?

## చట్ట సభల్లో బి 'సి 'లకు రిజర్వేషన్స్ ప్రవేశ పెట్టేదెప్పుడు..?

## బి'సి లకు రాజ్యాధికారం ఎప్పుడు?

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైనప్పటికి జనాభాలో 50శాతం వున్న బి 'సి లకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వక పోవడం వల్ల బి 'సి లకు సామాజిక ఆర్థిక రాజకీయ పంపిణీ న్యాయం అందని ద్రాక్షే అయింది. ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో ప్రభుత్వాలు పాలకులు బి' సి లకు స్వల్పకాలిక పథకాలు ప్రకటించి ఆశించిన మేరకు నిధులు కేటాయించక ఆశల పల్లకి లోకి తోచి అయోమయ విషవలయంలోకి నెట్టి వేసే సంస్కృతి రాజ్యవేలుతుంది. సంతుస్టీకరణ జిమిక్కులని ప్రదర్శించి మభ్యపెట్టే వాగ్దానాలతో ఓటు బ్యాంకుగా వాడుకునే సంస్కృతి నెలకొన్నది.రాజకీయ పార్టీలు ఎన్నికలప్పుడే బి సి జపం చేస్తూ సార్వత్రిక ఎన్నికల్లో చట్ట సభల్లో పోటీ చేయడానికి టిక్కెట్లు కేటాయింపులో బి'సిల పట్ల వివక్ష పాటించడం వల్ల ఎం 'బి 'సి లు కులవృత్తి దారులు చట్ట సభల్లో ప్రవేశించలేదు.ఎన్నికల సమయంలో పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు బి'సి సాధికారితపై ఇచ్చిన మాటలు నీటి మూటలైనాయి. సార్వత్రిక ఎన్నికల్లో లోకసభ అసెంబ్లీ అభ్యర్థులుగా బి'సిలకు టికెట్లు నిరాకరించడం పాలక పార్టీ ప్రతి పక్ష పార్టీల రాజకీయ విధానమైంది.గెలుపు గుర్రాల పేరున జాతీయ ప్రాంతీయ ఉప ప్రాంతీయ పార్టీలు ధనస్వాములకు స్కాం వీరులకుమాఫియా డాన్ లకు రియల్ వ్యాపారులకు పెట్టుబడి దారులకు వ్యాపార వాణిజ్య వేత్తలకు కార్పొరేట్ వేత్తలకు నేరచరితులకుటికెట్ల కెటాయింపులో పోటీ పడటం వల్ల రాజకీయ రంగం అవినీతి మయమైంది .రాజకీయాల్లో బి 'సి లు అంటరాని వారుగ పరిగణించే ధోరణులు ప్రబలడం పట్ల సామాజిక ఆర్థికవేత్తలు వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాను.

ఎన్నికల్లో విజయం సాధించటానికి ధన ప్రభావం అగ్రవర్ణ కుల ప్రభావంగీటు రాయికావడం గమనార్హం.దేశ జనాభాలో10 శాతాని కంటె తక్కువ వున్న అగ్రకులాల వారు చట్టసభల్లో ప్రవేశించి రాజ్యాధికారం చెలాయిస్తున్నారు. జనాభాలో దాదాపు 56 శాతం వున్న బి 'సిలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారు.కనీస వసతులు లేక దారిద్ర్య రేఖ కింద జీవిస్తున్నారు విధ్య వైద్య సౌకర్యాలు అవస్థాపన సౌకర్యాలు అందుబాటులో లేక పేదరికం నిరుద్యోగం నిరక్షరాస్యత అల్ప పౌష్టికాహారం అనారోగ్యం సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నారు.

**ప్రజాస్వామ్యం సమాన వాటా**

ప్రజాస్వామ్య దేశంలో అన్ని కులాల వారికి వారి జనాభా నిష్పత్తి ప్రకారం ప్రజాస్వామిక ప్రాతినిధ్య వాటా కల్పించాలి. దేశంలో స్వేచ్ఛా సమానత్వం సౌభ్రాతృత్వం సమాన అవకాశాలు అందరికీ కలిపించినప్పుడే సామాజిక న్యాయం సామాజిక సమానత్వం సమైక్యత సమగ్రత ఆర్థిక సమానత్వం సౌభ్రాతృత్వం శాంతి నెలకొంటుంది.

లికేంద్ర ప్రభుత్వ గణాంకాలు ' 'బి' సి ల ప్రాతినిధ్యం దేశములో బి'సి లకు రాజ్యాంగబద్ధమైన హక్కులు రాజకీయ హక్కులు భద్రత రక్షణ కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ప్రకారం 75 ఏళ్ల స్వాతంత్ర భారత్ లో రాజకీయ రంగములో బి'సి ల ప్రాతినిధ్యం14 శాతం దాట లేదని వెల్లడించింది.కేంద్రమంత్రి వర్గంలోరాష్ట్ర మంత్రివర్గంలో లోక సభ రాజ్యసభ రాష్ట్ర అసెంబ్లీలో కౌన్సిల్ ల్లో బి' సి ల ప్రాతినిధ్యం పై జరిగిన సర్వేలో ఆసక్తి కరమైన అంశాలు వెళ్ళడైనాయి. దేశ జనాభాలో 56 శాతం వున్న బి'సి లకు రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం 14 శాతం మించక పోవటం వల్ల బి' సిల సంక్షేమం అభివృధి ఆశించిన మేరకు జరుగలేదు.75 యేళ్ల ప్రజాస్వామ్య గణతంత్ర భారత్ లో రాజ్యాంగ లక్ష్యాలైన సామాజిక ఆర్థిక రాజకీయ పంపిణీ న్యాయం బి 'సిలకు జరుగలేదు. ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్స్ ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు అన్ని రంగాల్లో బి సి లకు అన్యాయం జరిగడం శోచనీయంబి 'సి'లు అన్నిరంగాల్లో నిర్లక్ష్యంలి రాజ్యాంగంలో చట్ట సభలకు ఎసీ' ఎస్టీ లకు సీట్ల రిజర్వేషన్స్ ప్రవేశ పెట్టి దేశ జనాభాలో 56 శాతం వున్న బిసి లకు చట్టసభల్లో సీట్లు రెర్స్వేషన్స్ ప్రవేశ పెట్టక అణిచివేశారు.దేశంలో ఉద్యోగ రంగములో బి 'సి ల వాటా 9 శాతం పారిశ్రామిక రంగములో బి 'సి ల వాటా 1 శాతం మాత్రమే వుంది. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల్లో బి 'సి ల వాటా 5 శాతం దాటలేదు.

**పీడిత కులాల సంక్షేమం**

ప్రపంచంలో అనేక దేశాల ప్రభుత్వాలు పీడిత 'తాడిత 'దళిత ఉపేక్షిత 'వర్గాలను సామాజిక ఆర్థిక రాజకీయ 'వైద్య :విద్య రంగాలలో సమగ్ర వికాసం కోసం కృషి చేస్తూ వుంటే మన దేశంలో పీడిత కులాలను అణిచివేయాలని చూడడం రాజ్యాధికారానికి దూరంగా ఉంచడం వల్ల రాజ్యాంగ లక్ష్యాలైన అందరికీ విధ్య అందరికీ వైద్యం అందరికీ ఉపాధి అనేది అందని ద్రాక్షగా మారింది.బి'సి సాధికారిత అధ్యయన కమిటీలి కేంద్ర ప్రభుత్వం 75 ఏళ్ల స్వాతంత్ర కాలములో దేశ జనాభాలో 56 శాతం వున్న బి' సి ల సామాజిక ఆర్థిక రాజకీయ. విధ్య వైద్య రంగాలలో శాస్త్ర సాంకేతిక వ్యాపార వాణిజ్య ఉద్యోగ రంగాల్లో సాధించిన ప్రగతి పురోగతి మీద అన్ని రంగాలలో బి 'సి లు ఎదుర్కొంటున్న సమస్యల మీద బి 'సిల అభివృధి సంక్షేమం కొరకు అమలైన చట్టాల ఫలితాల పట్ల సామాజిక వేత్తలు ఆర్థిక వేత్తలు పాలనావేత్తలు న్యాయ నిపుణులతో అధ్యయన కమిటీ వేసి బి 'సి ల సాధికారిత .పట్ల సమగ్ర అధ్యయనం చేయాలి .బి 'సి ల జనాభా గణన కులాల వారిగా జనాభా గణన చేసి కులాల వారిగా పథకాలు రూపొందించాలి బి 'సి లకు సబ్ ప్లాన్ అమలు చెయ్యాలి . బీ' సీ ల జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలి. లోకసభ రాజ్య సభ రాష్ట్ర అసెంబ్లీలో కౌన్సిల్ ల్లో బి' సి లకు సీట్లు రిజర్వ్.చేస్తూ పార్లమెంట్లో బిల్లు ప్రవేశ పెట్టాలి.75 ఏళ్ల లో చట్టసభ ల్లోకి ప్రవేశించని కులాలకు రాజకీయ ప్రాతినిధ్యం కలిపించాలి. జనాభా లో బి.సి ల వాటా ఎంతో రాజ్యాధికారంలోఅంతే వాటా ఇవ్వాలి. బి 'సి లకురాజ్యాంగం ప్రాధమిక హక్కులు రాజకీయ హక్కులు ఎన్నిక విధానం

రిజర్వేషన్స్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటు కేంద్ర రాష్ట్ర ఉమ్మడి జాబితా స్థానిక సంస్థల పరిపాలన విధానాల మీద నిపుణులచేతరాజ్యాంగం పట్ల అవగాహన చైతన్యం కలిగించాలి. కేంద్ర ప్రభుత్వం జనాభాలో 56 శాతం వున్న బి'సి' లకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు ప్రవేశ పెట్టాలి .56 శాతం జనాభా వున్న బి 'సి:లకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం కలిపించటానికి రాజ్యాంగాన్ని సవరించాలి. పార్లమెంట్లో బీ' సీ బిల్లు ప్రవేశ పెట్టి బి సి ల రాజ్యాధికార సాధనకు ఉపక్రమించాలి. బిసి ల అభివృద్ధే దేశాభివృద్ధి దిశగా ప్రభుత్వం కార్యాచరణతో సంక్షేమ భారత్ నిర్మాణానికి సమాయాత్తం కావాలని ఆశిద్దాం

**నేదునూరి కనకయ్య**
**అద్యక్షులు తెలంగాణ ఎకనమిక్ ఫోరం**
**హైదరాబాద్, 9440245771**

# కొరియా యుద్ధం : అమెరికా నేర్వాల్సిన గుణపాఠాలు !




అమెరికా అగ్రరాజ్యంగా వున్నందున, అది చేసిన తప్పుల ప్రభావాలు కూడా చాలా బలంగా వుంటాయి. ప్రాంతీయ ప్రధాన శక్తుల చట్టబద్ధమైన భద్రతా ఆందోళనలను గౌరవించాలన్నది ప్రధానంగా నేర్చుకోవాల్సిన విలువైన మొదటి పాఠం. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా సంయమనం పాటించాలన్నది రెండో పాఠం. ఇక చివరిది, తన మాతృభూమిని పరిరక్షించుకోవాలన్న చైనా కృతనిశ్చయాన్ని అమెరికా ఎన్నడూ తక్కువగా అంచనా వేయరాదు. ఇది అన్నింటికంటే ముఖ్యమైనది. కొరియా యుద్ధ విమరణ సంధిపై సంతకాలు జరిగి గురువారానికి 70 ఏళ్ళు పూర్తయింది. ఈ సంస్మరణ దినానికి ముందుగా, అమెరికా అణు బాలిస్టిక్ క్షిపణి దక్షిణ కొరియాలోని బుసాన్‌లో పర్యటించింది. 1981 తర్వాత అమెరికా జలాంతర్గామి జరిపిన మొదటి పర్యటన ఇది. ఈ చర్య ఉత్తర కొరియాకు హెచ్చరిక మాత్రమే కాదని, చైనాను నిలువరించడానికి కూడానని కొంతమంది అమెరికన్ కాంగ్రెస్ సభ్యులు బహిరంగంగానే చెప్పారు.అయితే ఇదంతా చూస్తుంటే కొరియా యుద్ధం నుండి నేర్చుకున్న గుణపాఠాలను అమెరికా సీరియస్‌గా తీసుకోనట్లు కనిపిస్తోంది. ఆనాడు చేసిన తప్పులనే పునరావృతం చేయాలని చూస్తున్నట్లుంది. ఫలితంగా, ఈ యుద్ధ విరమణ సంధి డెబ్బయ్యవ వార్షికోత్సవ తరుణంలో, యుద్ధం వల్ల నేర్చుకున్న గుణపాఠాలను సమీక్షించాల్సిన అత్యవసర ప్రాధాన్యత వుంది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జరిగిన అత్యంత తీవ్రమైన ప్రాంతీయ ఘర్షణల్లో కొరియా యుద్ధం ఒకటి. అమెరికా సైనిక చరిత్రలో అతి పెద్ద ఓటమిగా దీన్ని పరిగణిస్తారు. అయితే పీడకలగా నిలిచిన ఆ పరాజయాన్ని అమెరికా మరిచిపోయినట్లు కనిపించడం విచారకరం. ఉద్దేశపూర్వకంగానే అమెరికా దీన్ని విస్మరిస్తోంది. గతం నుండి గుణపాఠాలు నేర్చుకోవడంపై అమెరికన్లు నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో కొత్త సంక్షోభాలు తలెత్తినపుడు వాటిని ఎదుర్కొనడంలో ఇబ్బందులు పడతారు. పైగా చేసిన పాత తప్పులనే మళ్లీ చేసే అవకాశం వుంటుంది. అంతకన్నా అధ్వాన్నమైన అంశమేమంటే, కొంతమంది అమెరికన్ రాజకీయ నేతలు ఈ కొరియా యుద్ధం నుండి పూర్తిగా తప్పుడు పాఠాలు నేర్చుకున్నారు. వాటిని ఉపయోగించే నేటి అమెరికా విదేశాంగ విధానానికి తప్పుడు మార్గనిర్దేశనం చేస్తున్నారు. దీంతో కొత్త సంక్షోభాలను, చివరకు యుద్ధాలను కూడా అమెరికా రెచ్చగొట్టడానికి దారితీస్తోంది.అమెరికాకు కొరియా యుద్ధం నేర్పిన మూడు పాఠాలను పేర్కొంటూ అమెరికా విదేశీ వ్యవహారాల మేగజైన్ ఒక వ్యాసాన్ని ప్రచురించింది. "నిరోధకతను, సంసిద్ధతను వాషింగ్టన్ ఎన్నడూ అలక్ష్యం చేయరాదు. సదా పోరాటానికి, సైనిక పాటవాన్ని పెంచుకోవడానికి సిద్ధంగా వుండాలి" అన్నది మొదటి పాఠం. "రాజకీయాలు, పోరాటాలు అనేవి లోతుగా పెనవేసుకున్నాయ"న్నది రెండో పాఠం. "ఒకసారి పోరాటం చెలరేగిన తర్వాత, మితిమీరిన స్వీయ నిగ్రహం మరింతగా దూకుడును ఆహ్వానించగలదు." అన్నది మూడో పాఠం. ఈ మూడు పాఠాలు చైనాను లక్ష్యంగా చేసుకున్నాయి. ముఖ్యంగా తైవాన్ సమస్యను ప్రస్తావిస్తున్నాయి. అమెరికా అగ్రరాజ్యంగా వున్నందున, అది చేసిన తప్పుల ప్రభావాలు కూడా చాలా బలంగా వుంటాయి. వాటి వల్ల తనకు మాత్రమే ప్రమాదం గాకుండా ఆ ప్రాంతానికి, మొత్తంగా ప్రపంచానికి కూడా పెను భారంగా పరిణమిస్తాయి. ప్రాంతీయ ప్రధాన శక్తుల చట్టబద్ధమైన భద్రతా ఆందోళనలను గౌరవించాలన్నది ప్రధానంగా నేర్చుకోవాల్సిన విలువైన మొదటి పాఠం. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా సంయమనం పాటించాలన్నది రెండో పాఠం. ఇక చివరిది, తన మాతృభూమిని పరిరక్షించుకోవాలన్న చైనా కృతనిశ్చయాన్ని అమెరికా ఎన్నడూ తక్కువగా అంచనా వేయరాదు. ఇది అన్నింటికంటే ముఖ్యమైనది.

# మోసకారి మాటలు




నరేంద్ర మోడీ హయాంలో ప్రజల వాస్తవ ఆదాయం తగ్గిపోయింది. అంతేకాకుండా ఆయన హయాంలో నిత్యావసరాల ధరలు పెరుగుతూనే వున్నాయి. సామాన్యులు వినియోగించే వస్తువుల ధరలు, ముఖ్యంగా ఆహార పదార్థాల ధరలు ఇంత భారీ స్థాయిలో గతంలో ఎన్నడూ పెరగలేదు. ఒకవైపు వాస్తవ ఆదాయం తగ్గిపోతుంటే మరోవైపు జీవన వ్యయం పెరిగిపోతోంది. ఈ కాలంలో ధనవంతుల ఆదాయం, సంపద రాకెట్ వేగంతో పెరిగింది. నరేంద్ర మోడీ 2014 లోక్‌సభ ఎన్నికలకు ముందు అనేకానేక వాగ్దానాలు చేశారు. అప్పట్లో దేశంలో వున్న నిరుద్యోగుల సంఖ్యను అంచనావేసిన మోడీ...ఎన్నికల్లో గెలిస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. హామీ ఇచ్చిన ప్రకారం ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు వచ్చినట్లయితే ఐదేళ్లలో దాదాపు నిరుద్యోగు లందరికీ ఉపాధి లభించి వుండేది. నిజానికి మోడీ ఆ ఐదేళ్ల తర్వాత రెండోసారి కూడా ప్రధాని అయ్యారు. మొత్తం తొమ్మిదేళ్లుగా ఆయన అధికారంలో ఉన్నారు. కానీ ఏడాదిలో కనీసం 2 లక్షల మంది నిరుద్యోగులకు కూడా ఉపాధి కల్పించలేకపోయారని గణాంకాలు చెబుతున్నాయి. ఫలితంగా దేశంలో నిరుద్యోగుల సంఖ్య లేదా నిరుద్యోగిత రేటు తగ్గకపోగా పెరిగిపోయింది. దేశంలో నిరుద్యోగం ఆయన అధికారంలోకి రాకముందు కంటే నేడు చాలా ఎక్కువగా వుంది. గత తొమ్మిది సంవత్సరాలలో, ఆయన కొత్త ఉద్యోగాలను సృష్టించడంలో విఫలమయ్యారు. పని చేసే వారి లేదా కొత్త ఉద్యోగాలు పొందిన వారి ఆదాయం/జీతం పెరగకపోగా చాలా సందర్భాలలో తగ్గింది. అంటే నరేంద్ర మోడీ హయాంలో ప్రజల వాస్తవ ఆదాయం తగ్గిపోయింది. అంతేకాకుండా ఆయన హయాంలో నిత్యావసరాల ధరలు పెరుగుతూనే వున్నాయి. సామాన్యులు వినియోగించే వస్తువుల ధరలు, ముఖ్యంగా ఆహార పదార్థాల ధరలు ఇంత భారీ స్థాయిలో గతంలో ఎన్నడూ పెరగలేదు. ఒకవైపు వాస్తవ ఆదాయం తగ్గిపోతుంటే మరోవైపు జీవన వ్యయం పెరిగిపోతోంది. ఉన్న చోట ఉపాధి దొరకక వలసలు పోవడం వల్ల దేశ ప్రజల జీవన ప్రమాణాలు క్షీణించాయి. ఈ కాలంలో ధనవంతుల ఆదాయం, సంపద రాకెట్ వేగంతో పెరిగింది. అందువల్ల, ప్రపంచం లోని మిలియనీర్లు, శత కోటీశ్వరుల జాబితాలో భారతీయ బిలియనీర్ల సంఖ్య పెరిగింది. మోడీ హయాంలో జరిగిన ఆర్థికాభివృద్ధి అంతటిని పారిశ్రామికవేత్తలు సొంతం చేసుకున్నారని అర్థమవుతోంది. ఇటువంటి కఠోర వాస్తవాల నడుమ నిలబడిన మోడీ....తను మూడోసారి ప్రధాని కావడం ద్వారా భారత్‌ను మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతానని ప్రకటించారు. అంతేగాని, తాను మూడవసారి ప్రధాని అయితే సరుకుల ధరలు పెరగనివ్వబోమని మాత్రం చెప్పలేదు. కానీ 'దేశంలోని ఏ ఒక్క వ్యక్తిని కూడా ఖాళీగా కూర్చోనివ్వొద్దు' అన్నారు. ప్రతి ఒక్కరికీ పనిని కల్పించమన్నారు. ఆయన పూర్తి స్పృహతో ఆ మాట చెప్పలేదు. ఎందుకంటే ఆయన ఊహించిన మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలో నిరుద్యోగులకు, సామాన్యులకు ఒరిగేదేమీ ఉండదు. వారు ఎప్పటిలాగే అధిక ద్రవ్యోల్బణం, నిరుద్యోగం–తక్కువ ఆదాయాల వల్ల నలిగిపోతారు. అదానీ వంటి సంపన్నులు వెలిగిపోతారు. అయితే ప్రస్తుత స్థాయిలో ఆర్థిక వ్యవస్థ మూడవ అతి పెద్ద దేశంగా మారడానికి మోడీ అవసరం ఉండదు. యుపిఎ హయాంలో వృద్ధిరేటు సాధించిన వేగంతో కొనసాగి ఉంటే భారత్ ఇప్పటికే మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగి ఉండేది. మోడీ అధికారంలోకి వచ్చాక దాన్ని సాధించడానికి బదులుగా ఆ విజయాన్ని కొద్ది సంవత్సరాలపాటు వెనక్కి నెట్టేశారు.

# వరద విపత్తును ఎదుర్కొనేందుకు సర్వం సిద్ధం: కలెక్టర్ పి. ప్రశాంతి



నరసాపురం, జూలై 29 (ప్రజాపాలన ప్రతినిధి) :గోదావరి పరివాహక, తీరప్రాంత గ్రామాల ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి కోరారు. శనివారం పట్టణ పరిధిలోని లాకులు, నరసాపురం మండలం ధర్బరేవు డ్రైన్, వేములదీవి నల్లిక్రిక్, బియ్యపుతిప్ప తదితర ప్రాంతాలను, గోదావరి వరద ఉధృతిని జిల్లా కలెక్టరు పి ప్రశాంతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ప్రత్యేక అధికారితో పాటు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు క్షేత్రస్థాయిలోనే ఉండి సహాయ కార్యక్రమాలు అందించడానికి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. గర్భిణీ స్త్రీలు ఎవరికైనా డెలివరీతేది దగ్గరపడిన వారు, బాలింతలు, దీర్ఘకాలిక వ్యాధులతో విశ్రాంతి తీసుకున్న వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చేర్చడానికి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, వేటకు వెళ్ళ కుండా గోదావరి పరివాహక ప్రాంతాలలో పోలీసు బందోబస్తు పహారా చేస్తున్నామని పడవలు, వలలు భద్రపరిచే విధంగా చర్యలతో పాటు మత్స్య సంపదను మార్కెట్టుకు తరలించి విక్రయించుకునే ఏర్పాట్లు చెయ్యాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. గోదావరి ఏటి గట్లను నిరంతరం పర్య వేక్షించాలని, బలహీనంగా ఉన్నట్లయితే యుద్ధ ప్రాదిపదికన రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక బస్తాలు సిద్ధంచేసుకుని పాయింట్ల వారీగా నిల్వలు పెట్టుకోవాలన్నారు. ఎటువంటి విపత్తు పరిస్థితినైనా ఎదుర్కొ నేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పుకార్లు, వదంతులు నమ్మవద్దని అధికారులు సూచన సలహాలు పాటించాలని ప్రజలకు కలెక్టరు విజ్ఞప్తి చేశారు. శిధిలావస్థలో ఉన్న ప్రవేటు, ప్రభుత్వ భవనాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని గోదావరిలో నాటు పడవల రాకపోకలు జరగకుండా, పరివాహక ప్రాంతాల్లో ఎవ్వరూ సంచరించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. వరద ముంపు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలలో అన్నిరకాలు మందులతోపాటు, పాముకాటు విరుగుడు మందును ఉంచి నిరంతరాయంగా పనిచేయాలన్నారు. మండల కేంద్రంలో కంట్రోల్ రూములు 24 గంటలూ పనిచేయాలని ముంపు ప్రాంతాల ప్రజలకు అవసరమైన త్రాగునీరు అందించేందుకు మంచినీళ్ల ప్యాకెట్లను అందుబాటులో ఉంచామని అన్నారు. తుఫాన్ రక్షిత భవనాలలో అన్ని ఏర్పాట్లు సిద్ధంచేశామని లోతట్టు, తీరప్రాంత ప్రజలు పునరావాస కేంద్రాలకు రావాలని జిల్లా కలెక్టరు కోరారు. విద్యుత్, రక్షిత మంచినీటి సరఫరాకు అంతరాయం కలగకుండా, అంటు వ్యాధులు ప్రబలకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఎం. సూర్యతేజ, జిల్లా నీటిపారుదలశాఖ అధికారి పి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, తహశీల్దారు ఎస్.ఎం ఫాజిల్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆరేళ్ల పాప మిస్సింగ్ కేసును నిమిషాలలో చేదించిన జగ్గంపేట పోలీసులు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జగ్గంపేట గ్రామంలోని పద్మనాభ నగర్ కాలనీకి చెందిన రేష్మిత శ్రీదేవి అనే ఆరు సంవత్సరాల పాప ఆడుకోవడానికి వెళ్లి కనిపించకపోవడంతో కంగారుపడిన పాప బాబాయ్ గంగాధర్ 100 కాల్ నెంబర్కు ఫోన్ చేశారు. కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు పెద్దాపురం డి.ఎస్.పి శ్రీమతి లతా కుమారి, జగ్గంపేట సిఐబి సూర్య అప్పారావు గారి ఉత్తర్వుల ప్రకారం జగ్గంపేట ఎస్సై సిహెచ్ విద్యాసాగర్, హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, కానిస్టేబుల్ బంగార్రాజు పద్మనాభ నగర్ కాలనీకి వెళ్లి జల్లేడు పట్టారు. అయితే పాప మిస్ అయిన ఐదు నిమిషాల వ్యవస్థలో పోలీసులు ఆచూకీ కనుక్కున్నారు. దీంతో పాప కుటుంబీకులు ఊపిరి పీల్చుకున్నారు. ఎస్సై విద్యాసాగర్ పాపను ఎత్తుకొని తినుబండారాలు కొని ఇచ్చి, కుటుంబీకులకు అప్పగించారు. పోలీస్ సేవలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి.. ఆరుగురు వ్యక్తులు అరెస్టు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామ శివారుణ రహస్యంగా పేకాట నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ కు వచ్చిన సమాచారం మేరకు ఎస్సై విద్యాసాగర్ తమ సిబ్బందితో దాడులు నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ దాడుల్లో ఆరుగురు వ్యక్తులు అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి 3800 రూపాయల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందన్నారు.

## నల్ల బెల్లం స్వాధీనం నాటు సారా కేసులో ముగ్గురు అరెస్టు



గోకవరం జూలై 29 ప్రజా పాలన: ఎస్ఈబీ అడిషనల్ సూపర్డెంట్ పి సోమశేఖర్ ఆదేశాల మేరకు కోరుకొండ ఎస్ఈబి ఇన్స్పెక్టర్ గోకవరం గ్రామ శివారులో ఎస్ఈబీ దాడిల్లో. 600 లీటర్ల పులిసిన బెల్లం ఊటలు ధ్వంసం చేశారు. 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. సారా తయారు చేస్తున్న కాండ్రేగుల రాము అరెస్ట్ చేశారు. ఈ కేసులో సారా తయారీదారులకు నల్ల బెల్లం సరఫరా చేస్తున్న ముప్పిడి నాగేశ్వరరావు . నాయుడు రాజశేఖర్ అనే ఇరువురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి కొత్తపల్లి బెల్లం గోడౌన్ పై తనిఖీ నిర్వహించగా. నాటు సారా తయారీకి అక్రమంగా నిల్వ ఉంచిన 2450 కేజీల నల్ల బెల్లం స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఎస్ఈ బి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి సత్యనారాయణ, ఎస్సై టి నిరంజన్ రావు , హెడ్ కానిస్టేబుల్ శివకుమార్, నాగేంద్ర కుమార్, గౌస్ ఈ దాడిలో పాల్గొన్నారు.

## ఇవి జగనన్న కాలనీలు కాదు.. జగనన్న సాగర్లు

### మచిలీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ బండి రామకృష్ణ




మచిలీపట్నం టౌన్ జులై 29 ప్రజాపాలన :జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఫెయిల్యూర్ ఆఫ్ జగనన్న కాలనీ కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకృష్ణ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లాలో అతిపెద్ద లేఔట్ మచిలీపట్నం కరగ్రహారంలో 13వేల ఇళ్ల ఫ్లాట్లను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుతామన్న కాలనీ వాస్తవ పరిస్థితులు తెలిసే విధంగా పడవలో ప్రయాణం చేసి వాటి యొక్క దుస్థితిని తెలియజేసే విధంగా నిరసన వ్యక్తం చేసిన మచిలీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ బండి రామకృష్ణ , మచిలీపట్నం జనసేన నాయకులు కొట్టే వెంకటరావుగారు, వివిధ డివిజన్లో ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.మచిలీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ బండి రామకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి పేదల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటో వాళ్లు చేసే పనుల్లోనే కళ్లకు కట్టినట్టు కనబడుతుంది రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా మచిలీపట్నం జగనన్న కాలనీ మారుస్తాం అన్న పేర్ని నాని మాటలు ఇప్పుడు ఏమయ్యాయి ప్రజలు నివసించడానికి నాణ్యమైన స్థలాలు మచిలీపట్నం చుట్టుపక్కల ఎన్నో ఉన్నప్పటికీ లోతట్టు ప్రాంతాలైన కరగ్రహారం లోనే ఇవ్వడానికి గల కారణం ఏమిటో ప్రజలకు చెప్పాలి పేదలు ఎన్నో కలలతో నిర్మించుకుందాం అన్న ఇళ్లకు 48 గజాలు కేటాయించడం, అనేది జనసేన పార్టీ తరఫున



ఖండిస్తున్నాం వారికి కనీసం 100 గజాలు స్థలాన్ని కేటాయించినట్లయితే పేదలకు సొంతింటి కల నెరవేరిది ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ప్రజలకు మేము మీకు పట్టాలు ఇచ్చాం వెళ్లి ఇల్లు కట్టుకోండి లేదంటే వెనక్కి తీసుకుంటామని అధికారులు మాట్లాడుతుంటే పేదవాడి పైన అధిక భారాన్ని మోపుతున్నట్టే, మచిలీపట్నం జనసేన పార్టీ తరఫున పేదల పక్షాన నిలబడి తగిన న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని బండి రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వంపుగడవాలా చౌదరి , జనసేన నాయకులు కొట్టే వెంకట్రావు , మండల అధ్యక్షులు గల్లా తిమోతి,నరేష్,కొండ ,కర్రి మహేష్, మణిబాబు, ఎండి భాష తోట భాస్కరరావు,తోట రాజేష్,శివ ,బండి కరుణాకర్,కోళ్లపల్లి గణేష్,వడ్డీ చిరంజీవి, చలమలశెట్టి రమేష్,పవన్,వీర మహిళలు,పినిశెట్టి కుమారి,ఎరువు హేమశ్రీ,మానేపల్లి ఉషారాణి, మరియు ఇతర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## శరవేగంగా మచిలీపట్నం పోర్టు పనులు: జిల్లా కలెక్టర్ రాజాబాబు

మచిలీపట్నం కలెక్టరేట్ జులై 29 ప్రజాపాలన :మచిలీపట్నం పోర్టు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, వివిధ పనులకు నిర్దేశించిన టైం లిమిట్ లో పనులు పురోగతిలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి తమ క్యాంపు కార్యాలయం నుండి శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రంలో పోర్టు అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు.జిల్లా కలెక్టర్ తమ బంగ్లా నుండి పోర్టు, రెవిన్యూ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని మచిలీపట్నం పోర్టు అభివృద్ధి పనుల పురోగతి సిఎస్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రైల్ రోడ్ కనెక్టివిటీ సంబంధించి మూడు దశల్లో చేపట్టే రహదారి అభివృద్ధి పనులకు సంబంధించి మొదటి దశలో బీచ్ రోడ్డు నుండి బ్రేక్ వాటర్ వరకు మెటీరియల్ తరలించుటకు తాత్కాలిక రహదారి పనులు పూర్తయ్యాయని, ఈ రహదారి శాశ్వత అభివృద్ధి పనులు వెంటనే మొదలు పెట్టాలని, రెండవ, మూడవ దశల్లో రహదారి అభివృద్ధి పనులకు సంబంధించి భూ సేకరణ పనులు వేగవంతం గావించాలని అధికారులను ఆదేశించారు. సౌత్ బ్రేక్ వాటర్ పనులు 280 మీటర్ల వరకు పూర్తికాగా, నార్త్ బ్రేక్ వాటర్ పనులు వేగవంతం గావించాలన్నారు. టర్నింగ్ సర్కిల్ ఏరియా వద్ద ల్యాండ్ సైడ్ డ్రెడ్ జింగ్ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, ఆర్డిఓ ఐ కిషోర్, మచిలీపట్నం పోర్టు డెవలప్మెంట్ కార్పొరేషన్ ఈడీ విద్యాశంకర్, ఏ .ఈ. కే మహేష్, కలెక్టరేట్ సూపర్నెంట్ రాధిక, తాసిల్దారు శ్రీవిద్య వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## నిరాధార వార్తలను ప్రచురించడం ప్రసారం చేయడం జర్నలిస్టు విలువలకు వ్యతిరేకం




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి జూలై 29 : నిరాధార వార్తలను ప్రచురించడం ప్రసారం చేయడం జర్నలిస్టు విలువలకు వ్యతిరేకమని సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు అన్నారు. సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఆన్ లైన్ అవగాహన సదస్సు లో జర్నలిజం డిప్లమో విద్యార్థులను, వర్కింగ్ జర్నలిస్టుల్ని ఉద్దేశించి "వార్తా రాచన – నిజ నిర్ధారణ ", అంశం పై సీనియర్ జర్నలిస్టు, యూనిసెఫ్ మీడియా అవార్డు గ్రహీత ఉడుముల సుధాకర రెడ్డి ప్రసంగానికి ముందు ఆన్ లైన్ అవగాహన సదస్సు కు అధ్యక్షత వహించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు కొన్ని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా చానెళ్లు పాఠశాలలో గొడుగులతో విద్యార్థుల ఫోటోలు, వీడియోలు తీసి, వర్షానికి తడిసి పోతున్నట్లు వార్తా కథనాలను ప్రచురించడం,ప్రసారం చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే పాఠశాలను అధికారులు సందర్శించి దానిని "ఫేక్ న్యూస్" గా నిర్ధారించి చట్ట పరమైన చర్యలకు ఉపక్రమించారన్నారు. ఒక పక్క ప్రభుత్వం పాఠశాలలమౌలిక సదుపాయాల అభివృద్ధికి దశలవారీగా పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోన్న సంగతి తెల్సినా, ఇలా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ఇలా కొన్ని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా చానెళ్లు వ్యవహరించడం రాష్ట్రం లో సర్వ సాధారణమైపోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల వృత్తి ప్రమాణాలు, నైపుణ్యం పెంచడం మీడియా అకాడమీ బాధ్యత అని, అందుకే "వార్తా రాచన – నిజ నిర్ధారణ ", అంశం పై సీనియర్ జర్నలిస్టు, యూనిసెఫ్ మీడియా అవార్డు గ్రహీత ఉడుముల సుధాకర రెడ్డి ప్రసంగం ఏర్పాటు చేశామని ఆయన తమ అధ్యక్షుని తొలి పలుకుల్లో పేర్కొన్నారు.

## అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలి



పెడన జులై 29 ప్రజాపాలన : పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం బర్రిపాడు, కంచడం గ్రామాల్లో భారీ వర్షాలకు మునిగిన పంట పొలాలను పరిశీలిస్తున్న పెడన నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ శ్రీ- కాగిత కృష్ణ ప్రసాద్ మునిగిపోయిన పంట పొలాల్లో నీరు పోయేందుకు సంబంధిత శాఖ అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పర్యటన కార్యక్రమంలో జడ్పిటిసి మెంబర్ అర్జ వెంకట నగేష్ , బంటుమిల్లి మండలం ప్రధాన కార్యదర్శి బొర్ర కాశీ , కంచడం గ్రామం మాజీ సర్పంచ్ గంధం సత్యనారాయణ ,గుడిసేవ శ్రీరామ్ మూర్తి , బండారి కృష్ణమోహన్ , బర్రిపాడు సర్పంచ్ పామర్తి వెంకటేశ్వరరావు , పర్ణం సూరి ప్రకాష్ , వంక రోశయ్య , జోగి కోటేశ్వరరావు , జోగి గౌరీ శంకర్ , సింగంశెట్టి శ్రీను , భూపతి రమేష్ , పెందూరు కొండా , జొన్నలగడ్డ కొండా , సన్నాల ప్రసాద్ , గాంధీ , టిడిపి నాయకులు, కార్యకర్తల, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలు పరిశీలించిన జనసేన నాయకులు

### మీడియాతో జనసేన మాచర్ల నియోజకవర్గ నాయకులు రామాంజనేయులు



కారంపూడి.. జులై29..ప్రజాపాలన.. ప్రతినిధి :జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామంలో గల జగనన్న కాలనీ నీ జనసేన నాయకులు రామాంజనేయుల బృందం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇవి జగనన్న కాలనీలా లేక డంపింగ్ యార్డ్ ల అనేది అర్థం కావటం లేదని పేదలకు వైఎస్ఆర్ ప్రభుత్వం స్థలాలు ఇచ్చి సదరు స్థలాల్లో పేదలకు ఇల్లు నిర్మించకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన అన్నారు జగనన్న కాలనీలో ఏమాత్రం అభివృద్ధి లేదని పిచ్చి మొక్కలు మొలసి డంపింగ్ యాడ్ లను తలపిస్తుందని ఆయన అన్నారు పేదలకు ఇళ్ల స్థలం ఇచ్చాం కట్టించి ఇస్తాం అని మాట చెప్పిన వైసీపీ నాయకులు పేదలకు ఇల్లు కట్టకుండా ఎందుకు మౌనం వహిస్తున్నారు పేద ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు జగనన్న కాలనీలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కేసనపల్లి కృష్ణ బాబు అన్నారు పేద ప్రజలకు కేటాయించిన స్థలాల్లో పేద వర్గాలకు గృహాలు నిర్మించి జగన్ ప్రభుత్వం పేదల సొంతింటి కల సహకారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుడు కామేపల్లి ఏడుకొండలు కూరాకుల కోటేశ్వరరావు మరియు జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల మేలు కోరే ముఖ్యమంత్రి జగనన్న: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :పేదల ముఖ్యమంత్రి గా జగనన్న చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని, పేద ప్రజల మేలు కోరి ఎన్నో సంక్షేమ పథకాలు నేరుగా వారి బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమ చేస్తూ ప్రజల హృదయాలలో చెరగని ముద్రవేసుకున్నారని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు జగ్గంపేట లో నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన రైసు కార్డులు ఈరోజు వారి ఇంటికి వెళ్ళి పంపిణీ చేశారు.ఈ రేషన్ కార్డుల పంపిణీ దారులకు అర్హతను బట్టి అందవలసిన పథకాలు ఇక మీద అందుతాయన్నారు. ఈ సందర్భముగా రఘురామ్ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వ పనితీరు వివరించారు, గతంలో లబ్ధిదారులను జన్మ భూమి కమిటీలు ఎంపిక చేస్తే ఈరోజు లబ్ధిదారులను పారదర్శకంగా అర్హత ఆధారంగా సచివాలయంలో ఉద్యోగులు వాలంటీర్లు ఎంపిక చేస్తున్నారని అన్నారు. కుల, మత, పార్టీ, ప్రాంతాల కతీతంగా ఈరోజు పాలన జరుగుతుందన్నారు. జగనన్న ప్రభుత్వం లో గొప్పతనం ఏంటంటే అర్హత ఉంటే ఏ ఒక్కరూ పథకం అందకుండా ఆపలేరని, అర్హతలేని ఏ ఒక్కరికీ పథకం ఇవ్వలేరని అన్నారు. అవినీతి రహిత పాలన రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని మళ్లీ జగన్ ముఖ్యమంత్రి అవడం ఖాయమన్నారు. రైసు కార్డులు పంపిణీ చేసిన లబ్ధిదారులలో వాసంశెట్టి రాజేశ్వరి,పతోజు ఎల్లయ్యమ్మ,అందే కుమారి,కొర్ల సునీత లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గొల్లపల్లి శ్రీను,చెరుకూరి జయరాజు,కిలపర్తి వీరబాబు, నీలపల్లి అప్పారావు,పచ్చిపులుసు వీరబాబు, దత్తి శ్రీనివాసు,దొర సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు

## వర్షాకాలం సీజన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి..

**అంబేద్కర్ నగర్ సర్పంచ్ కిరణ్ బాబు..**



తల్లాడ, జులై 29 (ప్రజాపాలన న్యూస్): ఈ వర్షాకాలం సీజన్ లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తల్లాడ మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ బాబు సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ సీజన్ లో అధికంగా వ్యాధులు సోకే అవకాశం ఉన్నందునా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో పాత టైర్లు, వాడేసిన కొబ్బరిబోండాలు, తొట్లలో నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ఏమైనా లక్షణాలు కనిపిస్తే తక్షణమే డాక్టర్ ను సంప్రదించాలని కోరారు. గ్రామంలో ప్రజలకు వ్యాధులు సోకకుండా ఇప్పటికే పారిశుధ్య కార్యక్రమాలను వేగవంతం చేసినట్లు తెలిపారు. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## ఆరుట్ల గ్రామంలో పీర్లను దర్శించుకున్న టి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ



ఇబ్రహింపట్నం జూలై తేది 29 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం అరుట్ల గ్రామంలో మెహర్రం పీర్ల పండుగ సందర్భంగా పీర్లని దర్శించుకొని ప్యాతలు ఇచ్చి ప్రత్యేక ప్రార్ధనలు చేసిన తెలంగాణ రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో పీర్ల పండుగ వచ్చింది. అంటే గ్రామానికి ఒక పెద్ద పండుగ వాతావరణం ఏర్పడేది గ్రామంలో ని యువకులు కులం మతం తేడా లేకుండా హిందు ముస్లిం బాయి బాయి అంటూ పీర్ల దగ్గర మంట వేసి మంట చుట్టూ తిరుగు కుంటు హై సై దుల అంటూ పెద్ద ఎత్తున గ్రామస్తులు చిందులు వేస్తూ చాలా సంబరంగా పీర్ల పండుగ జరుపు కునే వాళ్ళు. ముస్లిం పెద్దలు చాలా మంది గ్రామాల్లో పట్టణాలకు వెళ్లటంతో ఆ.సంబరం కాస్త తగ్గిందిఅన్నారు ఇప్పుడు ఆచారం ప్రకారం తప్ప కుండా పీర్ల పండుగ జరపాలి గ్రామంలో పడిపోకుండా అని తప్పని సరి అని కొంత మంది ముస్లిం పెద్దలు ముందుకు వచ్చి పీర్ల పండుగ చేస్తున్నారు చాలా సంతోషం మళ్ళీ పాత రోజులు రావాలి పీర్ల పండుగ గ్రామాల్లో ఇంకా చాలా ఘనంగా జరగాలి రాష్ట్ర ప్రజలు అందరు సుఖ సంతోషాలతో జీవించాలని అల్లని కోరుకున్నాడు ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు. యండి. జలనిమియా. యండి .హాంజుం రపిక్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె



ఎర్రుపాలెం జులై 29 (ప్రజాపాలన ప్రతినిధి):గత 24 రోజులుగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు నిరవధిక సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికుల గోడి వినిపించుకునే నాధుడు లేడని కార్మికులు ఆవేదన వ్యక్త పరిచారు. అడక్కుండానేఅందరికీ అనేక రకాల పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నో ఏళ్లుగా పంచాయతీ కార్మికులుగా సేవ చేస్తున్న మమ్మల్ని,ఊరికి ఉపయోగపడే సఫాయి కార్మికుల్ని పట్టించుకోకపోవడం చోచనీయమన్నారు. మా యడల ఉదాసిన వైఖరి విడనాడి మా న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని ఇప్పటికైనా ప్రభుత్వం మాతో చర్చలు జరిపి గౌరవ వేతనంతో పాటు మల్టీపర్పస్ విధానం రద్దుచేసి మమ్మల్ని ఆదుకోవాలని గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు గంతాల నాగేశ్వరావు శనివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యక్షుడు పెద్ద మల్ల శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షుడు దూదిగం శ్రీనివాసరావు, కార్యదర్శి కలపాల రవి, ఉప కార్యదర్శి కూరపాటి సూరి, కోశాధికారి గోపాలరావు,పంచాయతీ కార్మికులు ఈశ్వరమ్మ,మల్లేశ్వరి. కోటేశ్వరావు,వేల్పుల.పో తయ్య, చిన్న, రాములు,నరేష్, కృష్ణ, రాంబాబు, రత్తయ్య, బాజీ పాల్గొన్నారు.

## తూటి కుంట్ల గ్రామంలో సిఎస్సి హెల్త్ కేర్ వారి వైద్య శిబిరం

బోనకల్, జూలై 29 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని తూటి కుంట్ల గ్రామపంచాయతీ కార్యాలయం నందు శనివారం సిఎస్సి వారి హెల్త్ కేర్ క్యాంపును సర్పంచ్ నోముల వెంకట నర్సమ్మ, బోనకల్ ఎంపీపీ సాబాగ్యమ్మ ప్రారంభించారు. ఈ శిబిరంలో దాదాపు 50 రకాల పరీక్షలు నిర్వహిస్తూ, వైద్య పరీక్షలను లేబర్ కార్డు కలిగి ఉన్నవారికి ఉచితంగా చేస్తున్నామని తెలియజేశారు. క్యాంప్ ఇంచార్జ్ జి .శ్రీనివాసరావు మాట్లాడుతూ లేబర్ కార్డు ఉన్నవారికి మాత్రమే వైద్య పరీక్షలు నిర్వహిస్తామని, కావున లేబర్ కార్డు ఉన్న వారు దాని ప్రాధాన్యత తెలుసుకొని వైద్య శిబిరం వద్దకి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. డాక్టర్ సాయికిరణ్ వారి బృందం చేస్తున్న వైద్య సేవలను సర్పంచ్, ఎంపీపీ అభినందించారు. అలాగే వైద్య శిబిరానికి కావాల్సిన సౌకర్యాలను సర్పంచ్ ఏర్పాటు చేశారు. ఈ హెల్త్ క్యాంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు నోముల పుల్లయ్య, పార్టీ సభ్యులు కంకణాల గోపాలరావు, ఫణితి, సౌర్యమ్మ లేబర్ కార్డు సభ్యులు పాల్గొన్నారు.



## రామంతాపూర్ డివిజన్లో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాదయాత్ర






మేడిపల్లి, జూలై 29 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి రామంతాపూర్ డివిజన్లో ప్రజా సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా 18వ రోజు రామంతాపూర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్, శ్రీరామ కాలనీ, కేసీఆర్ నగర్, సాయి కృష్ణ నగర్, అంబేద్కర్ విగ్రహం, బాలకృష్ణ నగర్, సాబేర కాలనీ, కురుమ నగర్, సత్య నగర్, బస్తీలలో ప్రాంతలలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఉత్సాహంగా జోరుగా హుషారుగా కొనసాగింది. నమస్తే ఉప్పల్ మీకోసం మీ ఎమ్మెల్యే నిదానంతో ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి పాదయాత్ర జనంలో తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ తక్షణ పరిష్కారానికి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి చేపట్టిన నమస్తే ఉప్పల్ మీకోసం మీ ఎమ్మెల్యే పాదయాత్ర ప్రారంభించారు. నేరుగా ప్రజలతో మమేకం అవుతూ ప్రజలు సమస్యలను ప్రత్యక్షంగా చూశారు. వెంటనే జిహెచ్ఎంసి అధికారులతో పరిష్కారానికి బాటలు వేశారు. రామంతాపూర్ , బస్తీ, కాలనీల్లో జరిగిన పాదయాత్రకు స్థానికులు స్పందించిన తీరుతో బీఆర్ఎస్ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ప్రజల నుండి సమస్యలు తెలుసుకుంటూ ఇంటి ఇంటికి తిరుగుతూ సమస్యలు మరియు వారి యోగ క్షేమాలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. పాదయాత్రలో ముఖ్యంగా గాంధీనగర్లో డ్రైనేజీ వ్యవస్థను ఆధునికరించాలని, పారిశుధ్య నిర్వహణ చేయించాలని, రోడ్లపై వర్షపు నీటి నిలువ లేకుండా చేయాలని, సాయి కృష్ణ నగర్, సాబేర కాలనీ, కురుమ నగర్, సత్యనగర్లలో, సిసి రోడ్లు డ్రైనేజీ, సిసి రోడ్లు వేయాలని , ఇంటి నెంబర్లు ఇప్పించాలని, విద్యుత్ దీపాలు వేయించాలని, నీటి కనెక్షన్లు ఇప్పించాలని,ఎమ్మెల్యే గారికి వినతి పత్రాలు అందజేశారు. అందుకు ఎమ్మెల్యే ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరిస్తూ వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం సత్య నగర్ కమ్యూనిటీ హాల్లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, సమస్యలను త్వరతగతిన పరిష్కరించిన విషయాలను తెలియజేశారు, ఈ పాదయాత్రలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, అరటికాయల భాస్కర్ ముదిరాజ్, లేతాకుల రఘుపతి రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, రామంతపూర్ డివిజన్ లిబిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎండి ముస్తాక్,లి ప్రధాన కార్యదర్శి జెసిబి రాజు, డివిజన్ అధ్యక్షులు, సుడుగు మహేందర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, డప్పు గిరిబాబు , మేకల ముత్యంరెడ్డి, పల్లె నర్సింగరావు, డాక్టర్ బి.వి చారి, ప్రధాన కార్యదర్శులు , కుమారస్వామి, సోమిరెడ్డి, స్థానిక నాయకులు రేపాక కుమారస్వామి, గంగిడి కృష్ణారెడ్డి, శాగ రవీందర్, శ్రీకాంత్ గౌడ్, తిప్పని సంపత్, నరేష్, వేముల చిన్న, నారాయణస్వామి, చాంద్ పాషా, డాన్ శీను, జహంగీర్, శ్రీనివాస్ రెడ్డి, బాలకుమర్, చిన్నా రావు, ,సీమ అశోక్, వినేష్ రెడ్డి, రహమాన్, నందికంటి శివ, సాయి, సమాద్ , అశోక్, ప్రశాంత్ గౌడ్ , చాపల లక్ష్మి, సంధ్యారాణి , విజయలక్ష్మి ,మంజుల, స్వప్న, పద్మ, రాణి రెడ్డి, యాదమ్మ, పద్మ,భాగ్యలక్ష్మి, భాగ్య రేఖ, రాజ్యలక్ష్మి, మహబూబి, సబిత, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ పి కల్వర్టు పగలగొట్టి నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు

**ప్రమాదాలకు నిలయంగా మారి ప్రజల రాకపోకలకు అంతరాయం అని స్థానికుల ఆందోళన**





బోనకల్, జూలై 29 ప్రజా పాలన ప్రతినిధి : ఎన్ఎస్పి కల్వర్టు పగుల గొట్టి నెలలు గడుస్తున్నా ఎవరు పట్టించుకొక పోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారి ప్రజల రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. వివరాల్లోకి వెళితే .. మండల కేంద్రంలోని స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్ నందు నారాయణపురం మైనర్ సాగర్ కాలువపై ఉన్న కల్వర్టు సాగర్ కాలువలు వచ్చినప్పుడు కల్వర్టు చెత్త చెదారంతో పేరుకుపోయి నీళ్లు రోడ్డు పైకి చేరి పక్కనే ఉన్న ఇళ్లల్లోకి చేరడంతో కల్వర్టు పగలగొట్టారు. పగలగొట్టి నెలలు గడుస్తున్న మరమ్మత్తులు చేపట్టకపోవడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందనీ స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చిన్న పిల్లలు ఆడుకునేటప్పుడు పడిపోయారంటే ప్రమాదాలు జరిగినట్లేనని అక్కడి స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. అధికారులు ఎవరు పట్టించుకోవడంలేదని వారు అంటున్నారు. మరమ్మత్తులు చేపట్టకపోవడంతో ఈకల్వర్టు శిధిలావస్థకు చేరిందని ప్రజలు అంటున్నారు. స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు , అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పాదచారులకు తీవ్ర ఇబ్బందిని కలిగిస్తుంది. దీంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఎన్ ఎస్ పి అధికారులు తగిన చర్యలు తీసుకోని కల్వర్టు ను మరమ్మతులు చేయించాలని గ్రామ ప్రజలు ముక్తకంఠంతో ఎదురుచూస్తున్నారు.ఎన్ఎస్పి డి ఈ వివరణ: కల్వర్టు పంచాయతీ రోడ్డులో ఉన్నందున పంచాయతీ వారి వేయించాలని, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఇరిగేషన్ కి సంబంధించిన వాటిని మరమ్మత్తులు చేపడుతుందని, 40 సంవత్సరాల క్రితం అక్కడ కాలువ ఉన్నప్పుడు అటువైపు దారి లేదని, 20 సంవత్సరాల కిందట ప్రైవేట్ పరంగా ఆనాటి సర్పంచ్ చావా వెంకటేశ్వరరావు అక్కడి ప్రజలకు నడవడానికి ఇబ్బందిగా ఉంటే వేయించారని, తను స్వయంగా నాతోనే చెప్పారని ఎన్ ఎస్ పి డి ఈ అన్నారు. కలవర్టు పగలగొట్టే సమయం లో స్థానికులకు నీళ్లు ఇళ్లలోకి చేరుతుంటే జెసిబి సహాయంతో సొంత ఖర్చులతోనే తనే పగలగొట్టాడని డి ఈ వివరణ ఇచ్చారు. కనుక పంచాయతీ డిపార్ట్మెంట్ కు సంబంధించిన ఫండ్స్ తోనే పంచాయతీ వారు కల్వర్టు నిర్మించాలని అది కూడా స్లాబ్ తోనే వేయాలని ఎన్ ఎస్ పి డి ఈ చెప్పడం జరిగింది. పంచాయతీ ఏఈ వివరణ: గ్రామపంచాయతీ తీర్మానం చేసి మాకు ఇస్తే మేము చేపిస్తామని పంచాయతీరాజ్ ఏఈ అన్నారు. మేము లోకేషన్ కాడికి వచ్చి చూస్తాము. ఆ వర్క్ కి ఫండ్స్ గురించి కూడా ఆలోచించాలని,చూసిన తర్వాత మా పై అధికారులకు తెలియజేస్తామని అన్నారు.

## ఉప్పల్ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి కృషి : రేవంత్ రెడ్డి



ఉప్పల్ పర్యటనకు వచ్చిన టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని ఉప్పల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఉప్పల్ ప్రెస్ క్లబ్ శాశ్వత భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. ఎన్నో ఏళ్లగా ఉప్పల్ మెయిన్ రోడ్డులో ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేసుకుని ఉన్నామని, ఉన్న భవనంలో ప్రజలకు ఉపయోగపడే ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్తూ ప్రజా సేవ చేస్తున్న తమకు శాశ్వత భవనం నిర్మించుకోవడానికి ఎంపీ నిధుల కేటాయించాలని రేవంత్ రెడ్డికి ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన రేవంత్ రెడ్డి ప్రెస్ క్లబ్ శాశ్వత భవనానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు కాంగ్రెస్ పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని ఉప్పల్ ప్రెస్ క్లబ్ కు ఎంపీ నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ ప్రెస్ క్లబ్ సభ్యులు రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నరోత్తం రెడ్డి, కార్యనిర్వాహన అధ్యక్షులు తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు సురేష్ కుమార్, శ్రీధర్ రావు, కోశాధికారి యాదగిరి, సంయుక్త కార్యదర్శులు అశోక్, శేఖర్ సలహాదారులు చంద్రమౌళి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



ఎర్రుపాలెం 29 జూలై ప్రజాపాలన ప్రతినిధి ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో చిన్న తిరుపతి గా పిలవబడుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం శనివారం నాడు గోవింద నామ స్వామి తో అధిక సంఖ్యలో శనివారం నాడు భక్తులు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు పూజలు నిర్వహించి అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ తెలంగాణ లో ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్న జమలాపురం గ్రామంలో తెలంగాణ చిన్న తిరుపతి భావిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి భక్తుడు అనుకున్న కోరికలు ఇస్తున్న వెంకటేశ్వర స్వామి దేవాలయం మన ప్రాంతంలో స్వామివారి ఉండటం మన అదృష్టంగా భావిస్తూ ప్రతి ఒక్కరు ఈ దేవాలయమును స్వామిని దర్శించుకుని ఆ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రుడైన కాగలరు ఈ కార్యక్రమంలో భక్తులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## 24వ రోజుకు చేరిన సమ్మె..

**తమ సమస్యల పరిష్కారం కోరుతూ పీర్లను వేడుకోలు**



ఇబ్రహింపట్నం జూలై తేది 29ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర వ్యాప్త జేఏసీ సమ్మె మంచాల మండలం లో 24 వ రోజుకు చేరింది. ఈ రోజు మొహర్రం పండుగ సందర్భంగా పీర్ల ను చేసి సీఎం కెసిఆర్ బుద్ధి మార్చి గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం అయ్యేలా చూడాలని పీర్లను వేడుకోవడం జరిగింది. ఈ సదర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఇన్ని రోజులూ గా సమ్మె చేస్తుంటే ఈ ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోకుండా వ్యవరిస్తోందని విమర్శించారు. కార్మికులు తమ సమస్యలను ఏరకంగా పరిష్కారం అవుతాయని ఆందోళన చెందుతున్నారని అన్నారు. అందుకే వారు రోజుకో విధమైన కార్యక్రమాలను చేస్తున్నారని చెప్పారు. ఈ రోజు పీర్ల పీర్లను వేడుకోవడం జరిగింది. కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను ఆపకుండా సమ్మెను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీ పి ఉద్యోగ కార్మిక యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఖాజా పాషా, భాస్కర్ నాయకులు గడ్డం రవి, చెన్నయ్య, అంజయ్య, దాసు, నరసింహ, రోషమ్మా, నరేష్, మల్లేష్, జంగయ్య,దర్శన్,యాదయ్య, వెంకటయ్య ,యాదయ్య, సుజాత, లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రవేశ పెట్టిన దళిత బంధు దేశానికి ఆదర్శం: జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు





బోనకల్, జూలై 29 ప్రజా పాలన ప్రతినిధి: కెసిఆర్ దళిత బంధు దేశానికే ఆదర్శం,భవిష్యత్తులో ప్రతీ దళిత కుటుంబానికి దళిత బంధు అందుతుందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. మండల పరిధిలోని జానికిపురం తేజ ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగిన బోనకల్ మండల ఎస్సీ సెల్ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరయ్యారు. జిల్లా దళిత నాయకులు గద్దల వెంకటేశ్వర్లు,బోనకల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంగల కనకయ్య అధ్యక్షతన జరిగిన ఎస్సీ సెల్ మండల స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, దళిత నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అయిన తరువాత 70 ఏళ్ల స్వతంత్ర భారతంలో అభివృద్ధికి నోచుకోని దళిత కుటుంబాల్లో వెలుగులు నింపిన మహనీయుడని,దళిత బంధు తో దళితుల కుటుంబాలలో వెలుగులు నింపారని అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్లు, గురుకులాలు, దళిత బంధు లాంటి గొప్ప గొప్ప పథకాలు ప్రవేశపెట్టి దళితుల తలరాతలను మారుస్తున్న అభినవ అంబేద్కర్ కెసిఆర్ ని రానున్న కాలంలో దళితుల కోసం ఇంతగా కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ కి మనమందరం అండగా ఉండాలని, భవిష్యత్తులో ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్లికార్జున రావు, మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, నాయకులు తమ్మారపు బ్రహ్మయ్య, కరివేద సుధాకర్,వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## విశ్వనగరం వర్షానికి వణుకుతోంది.. చినుకు పడితే గ్రామీణ ప్రాంతాలు అస్తవ్యస్తం: టి.డి.పి



మధిర జూలై 29 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక టిడిపి కార్యాలయంలో తెలంగాణలో టి.ఆర్.యస్ అధికారంలోకివచ్చినఅనంతరం2014రాష్ట్ర ముఖ్యమంత్రి కె.సి.ఆర్ రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ నగరం గురించి అనేక సార్లు మాట్లాడుతూ..గత పాలకులకు అసలు బుర్ర వుందా?ఈ రోడ్లు ఏంది?ఈ ట్రాఫిక్ ఏంది?ఈ డ్రైనేజ్ వ్యవస్థ ఏంది?అంటూ విమర్శలు చేసి,హైద్రాబాద్ ను ఎలా తీర్చిదిద్దుతామ్నో ఇక చూడండని గొప్పలు పోవటం జరిగిందని.. అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలైనా హైద్రాబాద్ పరిస్తితి ఎంత దారుణంగా వుందో ప్రజలందరూ చూస్తున్నారని టి.డి.పి రాష్ట్ర నాయకుడు చేకూరి.శేఖర్ బాబు ధ్వజమెత్తారు టి.డి.పి కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వంగాల.రామకోటి,ఐ-టి.డి.పి రాష్ట్రప్రధాన కార్యదర్శి వేమూరి.సునీల్, మధిరరూరల్ అధ్యక్షుడుమార్నీడి. పుల్లారావు,పట్టణ కార్యదర్శి చెరుకూరి.కృష్ణారావు తదితరులతో కలసి విలేకర్లతో మాట్లాడారు.ఈ సందర్భంగా టి.డి.పి నాయకులు మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ మరియు మండలాల పరిదిలో వర్షాకాలం రోడ్ల దుస్థితి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వాహన ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు

## మహిళల తో కలిసి వరి నాట్లు వేసిన సిఎల్పీ నేత భట్టి విక్రమార్క



మధిర కొత్తగూడెం భద్రాచలం జిల్లా లో భట్టి విక్రమార్క కు సమస్యలు ఏకరువు పెట్టుకున్న మహిళలుడిగ్రీ పట్టాలు చేత పట్టుకొని కూలీ పనులుకు వెళ్తున్న పట్టభద్రులుగోదావరి వరదలతో అతలాకుతలమైన భద్రాచలం డివిజన్ పరిధిలో మునక ప్రాంతాలను పరిశీలించడానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత భట్టి విక్రమార్క మల్లు స్థానిక ఎమ్మెల్యే పోదేం వీరయ్య తో కలిసి భద్రాచలం నుండి దుమ్ముగూడెం వెళ్ళే మార్గం మధ్యలో పాత నారాయణ పేట వద్ద వరి నాట్లు వేస్తున్న మహిళల తో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని వారితో కలిసి భట్టి విక్రమార్క వరి నాట్లు వేశారు. ఈ సందర్భంగా మహిళలు భట్టి విక్రమార్క వారి సమస్యలు ఏకరువు పెట్టారు వీరభద్రమ్మ అనే మహిళ నేను బీఎస్సీ నర్సింగ్ చేసి ఉద్యోగ అవకాశాలు లేక కూలీ పనులకు వస్తున్నా అని చెప్పగా మరో మహిళ కురం నాగమణి తాను కూడా బి. కాం కంప్యూటర్స్ చేసి కూలీ పనులతో జీవనం వెళ్లదీస్తున్నాము అని భట్టి విక్రమార్క తో తమ ఇబ్బందులు చెప్పారు అలాగే మరి కొందరు ఐటీడీఏ నుండి మాకు బోర్లు వేసుకోడానికి ఎటువంటి నిధులు అందడం లేదు అని కొందరు భట్టి విక్రమార్క విన్నవించారు...వారి సమస్యలు సవదానంగా విన్న సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మరో నాలుగు నెలల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుంది మీ అందరి సమస్యలు పరిష్కారం అవుతాయి అని వారికి భరోసా నిచ్చారు.

## పేరుకే మున్సిపాలిటీ అభివృద్ధి




మధిర జూలై 29 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో అనేక సమస్యలతో త్రాగునీటి సమస్య,పారిశుద్ధ్యం డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం గా ఉన్న పట్టించుకోని అధికారులుమున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు అంబర్ పేట పది రోజుల నుండి త్రాగునీరు లేని ప్రజల దయనీయ స్థితిపేరుకు మాత్రమే మున్సిపాలిటీలోని మూడో వార్డు అంబర్ పేట కానీ మూడో వార్డులో అనేక సమస్యలతో సతమతమవుతున్నారు.ఏ అధికారి కూడా తమ సమస్యలను పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. గత పది రోజులుగా వార్డులో త్రాగునీరు సమస్య ఉంటే ఏ ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు కనీసం స్పందించడం లేదు. మరమ్మతులకు చర్యలు తీసుకోవడం లేదు. వర్షం కారణంగా రోడ్లన్నీ నీటితో నిండిపోయి వాన నీరు మురికి గుంటల్లో, కాలువల్లో నిలిచిపోవడం వలన విపరీతంగా దోమలు వస్తున్నాయి. వాటి వలన ప్రజలు మలేరియా డెంగ్యూ వంటి రోగాలు బారిన పడే అవకాశం ఉంది. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## వర్షం వస్తే చాలు.... ఇళ్లలోకి పోటెత్తుతున్న వరద నీళ్లు



మేడ్చల్ జిల్లా (ప్రజాపాలన ప్రతినిధి): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పదవి 8వ డివిజన్లోని సంతోష్ నగర్ మరియు పాపయ్య నగర్ లో నీరు ఏరులైపారుతు ఇళ్లను ముంచి వేస్తున్నాయి. పది రోజులుగా కురుస్తున్న వర్షానికి చిన్నాపురం చెరువు నిండి అలుగు పారుతు చెరువు దగ్గర నుండి 500 మీటర్ల దూరం ఉన్న సంతోష్ నగర్ మరియు పావయ్య నగర్ కాలనీలలో వరద ముంచేత్తుతూ ఇళ్లలో నుండి బయటకి రాకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. వర్షం వస్తే చాలు ఇళ్లలోకి వరద నీరు చొచ్చుకు వచ్చి చిన్న విన్నం చేస్తున్నాయి. పడుకునే వసతి లేక పిల్లలతో సతమతమవుతున్న కుటుంబాలు చాలా ఉన్నాయి. ఇళ్లలోని సామాగ్రి, సరుకులు తడిచి నష్టపోవడమే కాక ఆహారం కోసం ఇబ్బందుల పాలవుతున్నారు. నాయకులు వస్తున్నారు వెళుతున్నారు కానీ వారికి సాయం చేసేవారు ఎవరు లేరు. మున్సిపల్ సిబ్బంది కూడా దీనికి సహకరించకపోవడం చాలా బాధాకరమని తెలిపారు. పది రోజులు కురిసిన వర్షాలకే ఇలా ఉంటే నెల అంతా వర్షాలు వస్తే మా పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించిన కాలనీవాసులు. 9 సంవత్సరాలుగా ఇవే ఇబ్బందులను ఎదుర్కొంటున్న కాలనీవాసులు వెంటనే 8వ డివిజన్ కార్పొరేటర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ దీనిపై దృష్టి సారించి అధికారులతో చర్చించి అండర్ గ్రౌండ్ రెయిన్ వాటర్ పైప్లైన్ ఏర్పాటు చేస్తే ఇలాంటి పరిస్థితి నుండి ఉపశమనం లభిస్తుందని. ఇలాంటి పరిస్థితి మరెన్నడు ఎదుర్కోకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసులు కోరారు.

## 33వ జాతీయస్థాయి కరాటే పోటీల ట్రోఫీ, బ్రోచర్ లను ఆవిష్కరించిన సినీనటుడు సుమన్...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):మార్షల్ ఆర్ట్స్ వల్ల ఆత్మరక్షణ మాత్రమే కాకుండా,క్రమశిక్షణతో కూడిన జీవితం అలవడుతుందని, సెప్టెంబర్ 9,10 వ తేదీలలో సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం లో 33 వ జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించనున్నట్లు సినీ నటుడు సుమన్ తెలిపారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో షాట్ ఖాన్ కరాటే, కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అకాడమీ ఫౌండర్, సినీ ప్రొడ్యూసర్ సి. రాజు తో కలిసి సినీ నటుడు సుమన్ కరాటే పోటీల ట్రోఫీ, బ్రోచర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ తన 45 ఏళ్ళ సినీ జీవితంలో క్రమశిక్షణతో ఉండడానికి తనకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగపడిందన్నారు.వెంకటేశ్వర స్వామి వంటి గొప్ప పాత్రలు వేసినప్పుడు షూటింగ్ సమయంలో అలుపు అనేది లేకుండా ఉండడం మార్షల్ ఆర్ట్స్ వల్లే సాధ్యమైందన్నారు. కుటుంబంలో ఒక్కరు కరాటే నేర్చుకున్నా కుటుంబం మొత్తానికి రక్షణ కల్పించగలుగుతారని అన్నారు.ముఖ్యంగా మహిళలు, పిల్లలు కరాటే నేర్చుకోవాలన్నారు. జీవితంలో ఏ ఇబ్బంది వచ్చినా ఎదుర్కొనే ధైర్యం, సామర్థ్యం కరాటే వల్ల సాధ్యమన్నారు.గ్రామాలు,పట్టణాలు తేడా లేకుండా ఈ కరాటే, కుంగ్ ఫు పోటీలలో అందరు పాల్గొనవచ్చని ఆయన తెలిపారు.టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ సి. రాజు మాట్లాడుతూ ఈ పోటీలు పలు విభాగాలలో నిర్వహిస్తున్నట్లు గ్రాండ్ ఛాంపియన్ షిప్, టీం కప్స్,35 సంవత్సరాలు పైబడిన వారికి సీనియర్ కటాస్, వెపన్ పోటీలు,12 సంవత్సరాలు పై బడిన వారికి, చిన్నారులకు,మాస్టర్ లకు కూడా అవార్డు లను అందజేయనున్నట్లు ఈ జాతీయ స్థాయి పోటీలలో చాలా మంది అన్ని రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున పాల్గొంటున్నట్లు,దేశ వ్యాప్తంగా ఇప్పటికే నాలుగు వేలకు పైగా మంది పలు విభాగాలలో రిజిస్టర్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు సుమన్,ప్రొడ్యూసర్ సి.రాజుతో పాటు మాస్టర్ లు వి.నరేందర్, సి హెచ్ రవి, శ్రీనివాస్, గోపాల్ నాగేశ్వరరావు, ఎల్లప్ప కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్తక సంఘం వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం



మధిర జూలై 29 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శనివారం నాడు వర్తక సంఘం వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుదుముల శ్రీనివాసరావు ఎర్ర శ్రీను జ్ఞాపకార్థం వారి మిత్ర బృందం ఏర్పాటు చేసిన అన్నదానాన్ని జేఏసీ పట్టణ కన్వీనర్ చెరుపల్లి శ్రీధర్ లెక్చరర్ ఆరోగ్య వరప్రసాద్ ప్రారంభించారు దాతలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న అని వర్తక సంఘంలో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పేదలకు అన్నదానం చేయటం అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం చేయటం వల్ల ఆ వెంకటేశ్వర స్వామి దీవెనలు అందరికీ ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ వారు దాతలు చెరుపిల్లి శ్రీధర్ అప్పారావు శశి కుమార్ పలువురు పాల్గొన్నారు

## భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు



మధిర రూరల్ జూలై 29 ప్రజాపాలన ప్రతినిధి ఉమ్మడి జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ముంపు ప్రాంతాన్ని పరిశీలించిన మండల పట్టణ కాంగ్రెస్ నాయకులుగత కొద్ది రోజులుగా కురిసిన వర్షాలకి భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చి గ్రామాలని, భద్రాచలం పట్టణాన్ని వరదతో ముంచెత్తింది.మల్లు భట్టి విక్రమార్ భద్రాచలంలోని వరద పీడిత ప్రాంతాల్లో పరిశీలనకు వెళ్లి ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రభుత్వం నుండి ముందుగా అల్పపీడనం ఏర్పడుతుందని కానీ ప్రభుత్వం దాని నుండి ముందు జాగ్రత్త చర్య తీసుకోలేదని ప్రజలకు ఎటువంటి సౌకర్యాలు లేకుండా ఇబ్బంది పడుతూ ఉన్నారని తక్షణమే ప్రభుత్వం నుండి వరద పీడిత ప్రాంతాలను నష్టపరిహారం వేయించి తగు చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంసెట్టి కిషోర్లి పట్టణ మున్సిపాలిటీ కౌన్సిలర్ లికోనధని కుమార్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి కిసాన్ సెల్ అధ్యక్షుడు లిదుంప వెంకటేశ్వర రెడ్డిలి బీసీ సెల్ అధ్యక్షుడు లిచిలువేరు బుచ్చిరామయ్యలి కాంగ్రెస్ నాయకులు లినిడమనూరి వంశీకృష్ణ పాల్గొన్నారు

## యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక



ఇబ్రహింపట్నం జూలై 29 ప్రజాపాలన ప్రతినిధి :అఖిల భారత యాదవ మహాసభ మంచాల మండల అధ్యక్షులు గజ్జి ఐలయ్య యాదవ్, మండల్ యూత్ అధ్యక్షులు కసరామొని రాజేష్ యాదవ్,ఆధ్వర్యంలో నోముల గ్రామంలో యాదవ సంఘ, యాదవ యూత్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శిగా, కసరమోని యాదగిరి యాదవ్ పోలమోని శివ యాదవ్ లను ఎన్నుకోవడం జరిగింది, యూత్ అధ్యక్షులు పుట్ట అనిల్, ప్రధాన కార్యదర్శి కసర ముని అనిల్ యాదవ్ ల ను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బద్దుల బాలరాజ్ , పోచమోని కృష్ణ,ఆవుల శ్రీను, జక్కుల యాదయ్య, బోయిని నర్సింహా, మండల్ నాయకులు కసరమోని శ్రీశైలం, బూర్గు ఐలయ్య,సంకటి శ్రీశైలం, కసరమోని మహేందర్,వట్టి జంగయ్య, పోలమోని మహేష్, విష్ణు,దోమ మధు, పోలేమోని మల్లేష్, సూరిగాల మల్లేష్, కసరమోని మల్లేష్, జంగయ్య,బాలయ్య ,శంకర్, అనిల్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పేషెంట్ కు రూ 10 వేలు ఆర్థిక సహాయం అందచేసిన గంధం నాగేశ్వరావు



మేడిపల్లి, జూలై 29 (ప్రజాపాలన ప్రతినిధి):రామంతాపూర్ డివిజన్ రాంశంకర్‌నగర్ కు చెందిన కె రాధా కృష్ణ (45) గత కొంతకాలంగా మౌత్ క్యాన్సర్ తో బాధపడుతున్నారు. రాధాకృష్ణ పనిచేస్తేనే గాని పూటగడవని పరిస్థితి. ఈ విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు రాధాకృష్ణ ఇంటికి వెళ్ళి అతనికి పరమార్శించి వారి కుటుంబానికి రూ 10 వేలు ఆర్థిక సహాయం చేశారు. అలాగే రాధాకృష్ణ కూతురు హర్షిత డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతుంది. డిగ్రీ పూర్తి అయేంతవరకు కాలేజ్ కి సంబందించిన ఖర్చులను భరిస్తామని గంధం నాగేశ్వరరావు వారి కుటుంబానికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ,మరియు కాలనీ వాసులు అనిల్ కుమార్ ,ధర్మా రెడ్డి ,శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## తల్లాడ మండలంలో కొండూరు సుధాకర్ విస్తృత పర్యటన..



తల్లాడ, జులై 29 (ప్రజాపాలన న్యూస్):ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బలపరిచిన సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ శనివారం తల్లాడ మండలంలో విస్తృతంగా పర్యటించారు. పాత మిట్టపల్లిలో పోట్రు తులసమ్మ, ముద్వ గూడూరు గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన ముద్వా అనిల్ కుమార్ ని పరామర్శించారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముద్వా నరసింహారావు, ముద్వా రామారావు, ముద్వా చిన్న వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, పోట్రు శ్రీనివాసరావు, బానోతు నరసింహారావు, మాగంటి శ్రీను, పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో మొహర్రంలో పాల్గొన్న మట్టా దయానంద్..



తల్లాడ, జులై 29 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో మోహరం పండుగ సందర్భంగా అక్బర్ పాషా,జమాల్ పాషా,నాగుల్ మీరా ఆధ్వర్యంలో నిర్వహించిన పీర్ల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్,తల్లాడ టౌన్ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, గ్రామ అధ్యక్షులు పొన్నం కృష్ణయ్య,వడ్డే రామారావు,చింతల నరేష్, సుధా నరసింహారావు,మరియన్న,కటికి కిరణ్,ఎర్రి కృష్ణారావు, అంజయ్య,దీవుల వెంకటేశ్వరరావు,చారి,ఎం.డి కమల్ పాషా,ఎం.డి యూనిస్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్టార్ ఫిల్మ్ మేకర్ కీ ఘోర పరాభవం తప్పలేదు




2016 లో 'ఏ దిల్ హై ముష్కిల్' సినిమా తర్వాత బాలీవుడ్ స్టార్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ సినిమాకు దర్శకత్వం వహించలేదు. ఒకప్పుడు సూపర్ హిట్ సినిమాలను రూపొందించిన కరణ్ జోహార్ పూర్తిగా నిర్మాణంపై దృష్టి పెట్టాడు. నిర్మాతగా స్టార్ ఫిల్మ్ మేకర్ అనే పేరును కూడా దక్కించుకున్నాడు. ఈ మధ్య కాలంలో బడా దర్శకులు సైతం బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడుతున్నారు. ఒకప్పుడు బాక్సాఫీస్ వద్ద వందల కోట్ల వసూళ్లను సునాయాసంగా రాబట్టిన స్టార్ ఫిల్మ్ మేకర్స్ ఇప్పుడు అత్యంత దయనీయ పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమయంలో కరణ్ జోహార్ నుండి సినిమా వస్తుండటంతో అందరి దృష్టి 'రాకీ ఔర్ రాణి కి ప్రేమ్ కహానీ' సినిమాపై ఉంది. రణవీర్ సింగ్, ఆలియా భట్ జంటగా నటించిన ఈ సినిమా కి మంచి పబ్లిసిటీ చేశాడు. బాలీవుడ్ స్టార్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ చాలా సంవత్సరాల తర్వాత రూపొందించిన సినిమా అంటూ తెగ ప్రచారం చేయడంతో మంచి ఓపెనింగ్స్ లభించడం ఖాయం అని అంతా అనుకున్నారు. కానీ దారుణమైన ఓపెనింగ్స్ నమోదు అయ్యాయి. సినిమా విడుదల అయిన వెంటనే బాలీవుడ్ లో మేము గొప్ప అంటూ ప్రచారం చేసుకునే సినీ విమర్శకులు.. రివ్యూవర్స్ మూడు నాలుగు అంటూ రేటింగ్స్ ఇచ్చేశారు. కానీ కలెక్షన్స్ ను చూస్తే మాత్రం సినిమా అసలు విషయం ఏంటి అనేది తెలిపోయింది. మరీ ఇలాంటి దారుణమైన ఓపెనింగ్స్ ఉంటాయని ఏ ఒక్కరు ఊహించలేదు. మొదటి రోజు కేవలం రూ.11 కోట్ల వసూళ్లు నమోదు చేసింది. ఈ మధ్య కాలంలో తెలుగు తమిళ సినిమాలు హిందీలో ఇంతకు మించి వసూళు నమోదు చేస్తున్నాయి. అలాంటిది బాలీవుడ్ స్టార్ ఫిల్మ్ మేకర్ గా పేరున్న కరణ్ జోహార్ సినిమా కి కూడా ఘోర పరాభవం బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద తప్పలేదు. బాలీవుడ్ లో ఈ మధ్య కాలంలో చాలా పెద్ద సినిమాలకు వచ్చిన ఫలితమే రాకీ ఔర్ రాణి కి ప్రేమ కహాని కి వచ్చింది అంటూ మీడియా వర్గాల టాక్.

## విశ్వక్ సేన్ 11 టైటిల్, గ్లింప్స్ కి టైం ఫిక్స్.!




మన టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో దర్శకుడు కృష్ణ చైతన్య తెరకెక్కిస్తున్న చిత్రం కూడా ఒకటి. మరి విశ్వక్ కెరీర్ లో 11వ సినిమాగా దీనిని అనౌన్స్ చేయగా ఇందులో తాను ఓ ఇంట్రెస్టింగ్ పాత్రని అయితే చేస్తున్నాడు. ఇక ఇదిలా ఉండగా ఈ సినిమా నుంచి అయితే మేకర్స్ రీసెంట్ గానే ఇంట్రెస్టింగ్ అప్డేట్ అందించగా ఇప్పుడు ఈ సినిమా టైటిల్ మరియు గ్లింప్స్ లాంచ్ కి అయితే డేట్ అండ్ టైం ని ఇప్పుడు అనౌన్స్ చేశారు. మరి ఈ సినిమా గ్లింప్స్ సహా టైటిల్ లను అయితే ఈ జూలై 31న ఉదయం 10 గంటల 19 నిమిషాలకి రిలీజ్ చేస్తున్నట్టుగా ఫిక్స్ చేశారు. అయితే ఇందులో విశ్వక్ బ్యాక్ లుక్ మంచి కేజ్రీగా ఉందని చెప్పాలి. పూల చొక్కా చెవికి మూడు రింగులుతో పక్కా మాస్ గా ఇందులో కనిపిస్తున్నాడు. మరి ఈ చిత్రానికి ఏ టైటిల్ పెడతారో తెలియాలి అని ఆరోజు వరకు ఆగాల్సిందే. ఇక ఈ చిత్రానికి నాగవంశీ – సాయి సౌజన్య లు నిర్మాణం వహిస్తున్నారు.

## పుష్ప మీటర్ లో మట్కా..?




టాలీవుడ్ లో ఈమధ్య పీరియాడికల్ సినిమాల హవా కొనసాగుతుంది. ప్రస్తుతం కథల కన్నా కొంతకాలం క్రితం జరిగిన కథలు.. అక్కడి పరిస్థితులను చూపి ఆడియన్స్ మెప్పు పొందుతున్నారు. రంగస్థలం, పుష్ప ఇలా అన్ని సినిమాలు ప్రేక్షకాదరణ పొందుతున్నాయి. ఇక లేటెస్ట్ గా మరో క్రేజీ సినిమా ఇదే స్కేల్ లో రాబోతున్నట్టు తెలుస్తుంది. ఇప్పటికే సెట్స్ మీద కొన్ని పీరియాడికల్ సినిమాలు ఉన్నాయి. లేటెస్ట్ గా మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కూడా మట్కా అంటూ మరో సినిమాతో వస్తున్నాడు. పలాస 1978 సినిమా డైరెక్ట్ చేసిన కరుణ కుమార్ డైరెక్షన్ లో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ సినిమా విషయంలో మేకర్స్ ప్లానింగ్ ఓ రేంజ్ లో ఉంది. టైటిల్ పోస్టర్ తోనే మట్కా సినిమాపై బజ్ క్రియేట్ చేశారు మేకర్స్. ముఖ్యంగా సినిమా మీద అంచనాలు పెంచేలా పీరియాడికల్ కాన్సెప్ట్ తో ఈ మూవీ వస్తుంది. రంగస్థలం సినిమా తెలుగు వరకే హిట్ అయినా పుష్ప సినిమా పాన్ ఇండియా రేంజ్ లో బ్లాక్ బస్టర్ అయ్యింది. పుష్ప తరహాలోనే ఇప్పుడు ఈ వరుణ్ తేజ్ మట్కా సినిమా వస్తుంది. కరుణ కుమార్ తన ప్రతి సినిమాలో విలేజ్ వాతావరణాన్ని చూపిస్తూ వస్తున్నారు. ఇప్పుడు మట్కాతో మరోసారి తన మార్క్ చూపించాలని చూస్తున్నారు. ఈ సినిమాను వైరా క్రియేషన్స్ బ్యానర్ లో మోహన్ చెరుకూరి, విజయేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు. సినిమాలో హీరోయిన్ గా మీనాక్షి చౌదరిని తీసుకున్నారు. జివి ప్రకాష్ మ్యూజిక్ అందిస్తున్న సినిమా పాన్ ఇండియా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. విలేజ్ కథలు చెప్పడంలో పట్టు ఉన్న కరుణ కుమార్ ఈసారి అదే తరహాలో మట్కా అంటూ రాబోతున్నాడు. ముఖ్యంగా ఈ సినిమాలో వరుణ్ తేజ్ ఎలా ఉంటాడు.. సినిమా ఎలా ఉండబోతుంది అన్నది తెలియాల్సి ఉంది. వైరా క్రియేషన్స్ బ్యానర్ లో సెకండ్ ప్రాజెక్ట్ గా ఈ సినిమా వస్తుంది. వరుణ్ తేజ్ కెరీర్ లో ఈ సినిమా స్పెషల్ మూవీ అవుతుందని చెప్పొచ్చు. వరుణ్ తేజ్ ప్రస్తుతం ప్రవీణ్ సత్తారు డైరెక్షన్ లో గాండివధారి అర్జున సినిమా చేస్తున్నాడు. యాక్షన్ ఎంటర్టైనర్ గా రాబోతున్న ఈ సినిమా నుంచి రీసెంట్ గా వచ్చిన టీజర్ అంచనాలు పెంచింది. ఈ సినిమా తర్వాత వరుణ్ తేజ్ మట్కాతో పాన్ ఇండియా రేంజ్ లో సందడి చేయాలని చూస్తున్నాడు.

## 'బేబి" టీం కోసం రాబోతున్న మెగాస్టార్.!



యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ఆనంద్ దేవరకొండ హీరోగా వైష్ణవి చైతన్య హీరోయిన్ గా నటించిన లేటెస్ట్ బ్యూటిఫుల్ లవ్ స్టోరీ చిత్రం "బేబి". మరి దర్శకుడు సాయి రాజేష్ తెరకెక్కించిన ఈ చిత్రం భారీ హిట్ అయ్యి టాలీవుడ్ లో సెన్సేషన్ ని సెట్ చేసింది. అయితే ఈ చిత్ర యూనిట్ ని టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి సినిమా చూసి చిత్ర దర్శకుడు సాయి రాజేష్ ని నిర్మాత ఎస్ కె ఎన్ ని అభినందించడం జరిగింది. అయితే ఈ హ్యాపీ మూమెంట్ ని అయితే దర్శకుడు పంచుకోగా తన కల నెరవేరింది అని చెప్పుకొచ్చారు. అయితే ఇందులోనే ఈ వేడుకలు గ్రాండ్ గా చేస్తున్నట్టుగా ఓ మెగా ఈవెంట్ ని నిర్వహిస్తాము అని దానికి మెగాస్టార్ గెస్ట్ గా రాబోతున్నారు అని ఇన్ డైరెక్ట్ గానే కన్ఫర్మ్ చేసేసాడు. దీనితో బేబి టీం కోసం మెగాస్టార్ కదిలి వస్తున్నారని చెప్పాలి. అయితే ఈ మెగా ఈవెంట్ కి ఇంకా డేట్ రావాల్సి ఉంది.

## మోక్షజ్ఞ సినిమాతో మరో నారా వారసుడి ఎంట్రీ



నందమూరి నటసింహం బాలకృష్ణ వారసుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం అభిమానులు ఎప్పటినుంచో ఈగర్?గా వెయిట్ చేస్తున్న సంగతి తెలిసిందే. మోక్షజ్ఞ ఎంట్రీపై రోజుకో వార్త నెట్టింట్లో వస్తూనే ఉంటుంది. తాజాగా మరో ఆసక్తి కరమైన వార్త సోషల్?మీడియాలో వైరల్ గా మారింది. మోక్షజ్ఞ సినిమాతో మరో నారా వారసుడు ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు ప్రచారం తెరపైకి వచ్చింది. బోయపాటి శ్రీను దర్శకత్వంలో మోక్షజ్ఞ ఎంట్రీ ఇవ్వనున్నారని ఎప్పటినుంచో ప్రచారం సాగుతోంది. ఈ మధ్యలో మోక్షజ్ఞ స్లిమ్ అండ్ హ్యాండ్సమ్ లుక్ లోకి మారిన పిక్స్? కూడా వైరల్? అయ్యాయి. ఈ లుక్ సినిమా కోసమేనని అభిమానులు అంతా మాట్లాడుకున్నారు. ఇక ఈ సినిమాలో శ్రీలీలను ఫిక్స్ చేశారనే వార్తలు కూడా ఆ మధ్యలో వచ్చాయి. బాలయ్యనే.. మోక్షజ్ఞకు శ్రీలీల అయితేనే సరిజోడి అని సెలెక్ట్ చేశారని అంతా అన్నారు. ఈ క్రమంలోనే ఇప్పుడు మరో నారా వారసుడు కూడా ఈ చిత్రంతో ఎంట్రీ ఇస్తారని చెబుతున్నారు. అతడు మరెవరో ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి మనవడు దేవాన్ష్. నారా బ్రహ్మిణి, నారా లోకేష్?ల ముద్దుల కుమారుడు దేవాన్ష్. మోక్షజ్ఞ సినిమాలో నటించనున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ సినిమాలో మోక్షజ్ఞ చిన్నప్పటి పాత్రలో దేవాన్ష్ కనిపించనున్నారని టాక్ వినిపిస్తోంది. ఇక ఈ వార్త విన్న నందమూరి అభిమానులు తెగ సంబరపడితున్నారు. సిల్వర్? స్క్రీన్?పై ఒకేసారి ఇద్దరు వారసులు ఎంట్రీ ఇస్తున్నారని తెలియనుండడంతో మురిసిపోతున్నారు. ఇకపోతే నారాబ్రహ్మిణికి సినిమాలు అంటే పెద్దగా ఇష్టం ఉండదని అప్పట్లో అనేవారు. కానీ ఇప్పుడు తమ్ముడి కోసం... కొడుకును సినిమాల్లోకి పంపిస్తోందని తెలుస్తోంది. అయితే వార్తల్లో నిజమెంతో తెలీదు కానీ.. దీనిపై ఓ క్లారిటీ రావాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి ఉండాల్సిందే. కాగా, గతంలో మోక్షజ్ఞ ఎంట్రీపై బాలయ్య స్పందించిన సంగతి తెలిసిందే. అమెరికాలో తానా సభలకు హాజరైన బాలయ్య.. అక్కడ మీడియాతో మోక్షజ్ఞ ఎంట్రీపై మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల తర్వాత మోక్షజ్ఞ ఎంట్రీపై దృష్టి పెట్టనున్నట్లు బాలయ్య స్పష్టత ఇచ్చారు. చూడాలి మరి ఇక బాలయ్య వారసుడు–నారా వారసకుడు కలిసి ఎంట్రీ ఎప్పుడు ఇస్తారో..

## అవైటెడ్ మార్వెల్ సిరీస్ "లోకి 2" రిలీజ్ డేట్ ఫిక్స్.!




గత కరోనా టైం లో ఓటిటి కంటెంట్ కి ఎంత పాపులారిటీ వచ్చిందో అందరికీ తెలిసిందే. అయితే ఇదే సమయంలో ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ మరియు కామిక్ సంస్థ మార్వెల్ స్టూడియోస్ నుంచి కూడా పలు ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కి వచ్చాయి. మరి ఆ సిరీస్ లలో సెన్సేషనల్ హిట్ అయ్యిన వెబ్ సిరీస్ "లోకి" కూడా ఒకటి. మరి టామ్ హిడ్లస్టన్ మెయిన్ లీడ్ లో నటించిన ఈ సిరీస్ తోనే రాబోయే మర్వెల్ చిత్రాలు అన్నీ ముడిపడి ఉన్నాయని అర్థం అయ్యింది. ఇక ఈ ఫస్ట్ సీజన్లో పెద్ద హిట్ కావడంతో అంతా ఇక సీజన్ 2 ఎప్పుడు వస్తుందా అని ఆసక్తిగా ఎదురు చూసారు. మరి ఫైనల్ గా అయితే ఈ సిరీస్ రిలీజ్ డేట్ ని ఇప్పుడు మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. మరి ఈ సిరీస్ ఈ ఏడాది అక్టోబర్ 6 నుంచి డిస్నీం హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానున్నట్టుగా తెలిపారు. మొత్తానికి అయితే లోకి ఫ్యాన్స్ కి ఇదొక గుడ్ న్యూస్ అనే చెప్పాలి.

Ph: 7660027682
SNEHA MACS Ltd
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 22 YEARS CELEBRATIONS
మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువుకు, పెళ్లి కోసం కానుకగా
5 సం.ల ఫిక్స్ డ్ డిపాజిట్ పై 12% వడ్డీ
గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
Email: snehamacsltd@gmail.com

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989